# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్ 06.12.2024 | 24 క్యారెట్లు 80,215.00 | కిలో వెండి 1,07,000.00 | 32 °C | సంపుటి:3 | సంచిక:44

www.vishalabharati.com


# బీజేపీ, బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

- కాంగ్రెస్‌లో చేరిన సోయం, ఆత్రం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారు
- మంచి ముహూర్తం కోసం వెయిట్ చేస్తున్నారు
- టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

బీజేపీ నేత, మాజీ ఎంపీ సోయం బాపూరావు, బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గాంధీ భవన్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ ఆధ్వర్యంలో వీరిద్దరూ హస్తం పార్టీలో చేరారు. అనంతరం మహేశ్‌కుమార్‌గౌడ్‌మాట్లాడుతూ కాంగ్రెస్ పై విమర్శలు చేస్తున్న కొంతమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమతో టచ్ లో ఉన్నారని తెలిపారు. ఆ ఎమ్మెల్యేలు మంచి ముహూర్తం చూసుకొని

..మిగతా 2 లో



# కేసీఆర్.. నీ పెద్దరికం నిలబెట్టుకో

- మీ పిల్లలిద్దర్నీ మాపై ఉసిగొల్పుతారా..?
- వారిని నియంత్రించాల్సిన బాధ్యత మీదే
- అసెంబ్లీకి వచ్చి ప్రశ్నించండి.. సూచనలివ్వండి
- ప్రతిపక్ష సీటు ఖాళీగా ఉండటం మంచిది కాదు
- సర్కారు అంటే 119 మంది ఎమ్మెల్యేలు
- ఇప్పటికైనా మీ ఆలోచనా విధానం మారాలి
- ప్రజాపాలన ఉత్సవాలకు హాజరుకండి
- ఇందిరమ్మ ఇళ్లలో మొదటి ప్రాధాన్యం పేదలకే
- ఏడాదిలో 55వేల ఉద్యోగాలిచ్చాం
- ఇందిరమ్మ ఇళ్ల యాప్ ఆవిష్కరణలో సీఎం రేవంత్ రెడ్డి



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఆత్మగౌరవంతో బతకాలనేది పేదల కల అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల పథకం యాప్‌ను సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "రోటీ కపడా ఔర్ మకాన్ అనేది ఇందిరమ్మ నినాదం. ఇల్లు, వ్యవసాయ భూమిని ప్రజలు ఆత్మగౌరవంగా భావిస్తారు. అందుకే ఇందిరాగాంధీ దశాబ్దాల క్రితమే ఇళ్లు, భూపంపిణీ పథకాలను ప్రారంభించారు. దేశంలో గుడి లేని ఊరు ఉండొచ్చు కానీ.. ఇందిరమ్మ కాలనీ లేని ఊరు లేదు. రూ.10 వేలతో ప్రారంభమైన ఇందిరమ్మ ఇళ్ల పథకం నేడు రూ.5 లక్షలకు చేరుకుంది. ఇంటి నిర్మాణానికి ప్రతి పేదవాడికి రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తున్నాం. అర్హులైన వారికే ప్రభుత్వ ఇల్లు చెందాలనేది మా లక్ష్యం. తొలి దశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి పరిపాలన అనుమతులు ఇచ్చాం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

**కేసీఆర్ రావాలి.. ప్రశ్నించాలి..**

అనంతరం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఉద్దేశించి రేవంత్ పలు వ్యాఖ్యలు చేశారు. ప్రధాన ప్రతిపక్ష నేత సీటు అసెంబ్లీలో ఖాళీగా ఉండటం రాష్ట్రానికి మంచిది కాదన్నారు. అసెంబ్లీకి కేసీఆర్ వచ్చి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని కోరారు. రాష్ట్రంలో అధికార, విపక్షాలు అంటే భారత్‌పాకిస్థాన్ తరహాలో పరిస్థితిని ఎందుకు మార్చారని ప్రశ్నించారు. "ఎవరినో నిందించుకుంటూ కాలం గడపకుండా సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ

..మిగతా 2 లో

# ఎమర్జెన్సీని తలపిస్తున్న రేవంత్ పాలన

- ఏడో గ్యారెంటీగా రాజ్యాంగ ఉల్లంఘనలు
- అక్రమ అరెస్టులు, నిర్బంధాలు తప్ప రేవంత్ చేసిందేంటి?
- పోలీసులను అడ్డుపెట్టుకొని విపక్షాల గొంతు నొక్కుతారా?
- కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు అష్టకష్టాలు
- నిరుద్యోగుల వీపులు కమిలేటట్లు కొట్టారు
- అధికారం శాశ్వతం కాదు
- రేవంత్ ఈ విషయాన్ని గుర్తించుకోవాలి
- మాజీ మంత్రి హరీశ్ రావు



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణలో ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి పాలన ఇందిరాగాంధీ ఎమర్జెన్సీని తలపిస్తోందని మాజీ మంత్రి హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క చాన్స్, మార్పు అంటూ అధికారం చేజిక్కించుకుని రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడటం తప్పించి మరే మార్పు తీసుకురాలేదని దుయ్యబట్టారు. నిర్బంధాలు, అక్రమ అరెస్టులు, రాజ్యాంగ ఉల్లంఘనలు తప్ప రేవంత్ తెచ్చిన మార్పు ఏమీ లేదని విమర్శించారు. గురువారం గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ నుంచి విడుదలైన అనంతరం హరీశ్‌రావు మీడియాతో

..మిగతా 2 లో



## ఆటో రామ్‌ప్రసాద్‌కు సీరియస్

- ఓఆర్ఆర్‌పై కారుకు యాక్సిడెంట్
- జబర్దస్త్ ఫేమ్ కమెడియన్‌కు గాయాలు
- అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించిన పోలీసులు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

జబర్దస్త్ కమెడియన్ ఆటో రాంప్రసాద్ రోడ్డు ప్రమాదం బారిన పడ్డాడు. అతను ప్రయాణిస్తున్న కారుకు యాక్సిడెంట్ కావడంతో జబర్దస్త్ నటుడికి గాయాలయ్యాయని తెలుస్తోంది. ఎప్పటిలాగానే గురువారం షూటింగ్‌కు వెళుతుండగా

..మిగతా 2 లో

# ఆరు గ్యారెంటీల్లో అమలు చేసిందెన్ని?

ఏడాది పూర్తయినా మాట నిలబెట్టుకోలేదు

- ప్రభుత్వానికి హామీలు గుర్తు చేస్తాం
- కాంగ్రెస్ మోసాలు ఎండగడతాం
- అందుకే హైదరాబాద్ లో భారీ సభ
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

కాంగ్రెస్ పరిస్థితి గురువింద గింజ సామెతలా ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇచ్చిన

..మిగతా 2 లో



## పీఎస్ఎల్వీ-సీ59 ప్రయోగం సక్సెస్

..మిగతా 2 లో

- నిప్పులు చిమ్ముతూ కక్ష్యలోకి ప్రవేశించిన నౌక
- శ్రీహరికోట నుంచి 4.04 గంటలకు లాంచ్
- సూర్యుడి బాహ్య వాతావరణంపై పరిశోధనలు
- ప్రోబా ప్రయోగాలకు ఇస్రో ఛైర్మన్ శుభాకాంక్షలు



## మంత్రి ఉత్తమ్ ఫోన్ ట్యాప్ చేస్తున్నారు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలవి కూడా
- రాష్ట్రంలో భయానక పరిస్థితులు
- గాంధీ భవన్ ఆదేశాలతోనే బీఆర్ఎస్ నేతలపై కేసులు
- బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్


..మిగతా 2 లో



..మిగతా 2 లో

## ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి బెయిల్

- రూ.5వేల జరిమానా వేసిన జడ్జి





# మున్సిపాలిటీల్లో గ్రామాల విలీనం ఖాయం

- గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన హైకోర్టు
- పట్టణ ప్రాంతాలుగా మారనున్న 51 గ్రామాలు
- విలీనంపై దాఖలైన పిటిషన్లు కొట్టేసిన హైకోర్టు

..మిగతా 2 లో

- సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన ఫడ్నవీస్
- కొలువుదీరిన 'మహా' ప్రభుత్వం
- రోగికి 5లక్షల ఆర్థిక సాయంపై తొలి సంతకం
- డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్
- హాజరైన మోదీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా



# ఫడ్నవీస్ అనే నేను..

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

మహారాష్ట్రలో నూతన ప్రభుత్వం కొలువు తీరింది. మూడోసారి ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ సీపీ రాధాకృష్ణణ్ ఆయనచే ప్రమాణం చేయించారు. డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా,

..మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
06.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



## బీజేపీ, బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

మొదటిపేజీ తరువాయి

హస్తం పార్టీ కండువా కప్పుకుంటారని చెప్పారు. హరీష్ రావు, కౌశిక్ రెడ్డి చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవాలనుకుంటే ఊరుకునేది లేదని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. నోటికి ఏది వస్తే అదే మాట్లాడతామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. చట్టం ఎవరికీ చుట్టం కాదని.. తప్పు చేసిన అందరూ శిక్షార్హులే అని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 100 శాతం అభివృద్ధి చేశామని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ మార్క్ పాలనకు బీజం పడుతోందని తెలిపారు. ప్రజల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ చూసి బీఆఎస్ నేతలు ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. రెండు లక్షలకు పైగా రుణమాఫీ ఒకే దశలో దేశంలో ఎక్కడా జరుగలేదని అన్నారు. అంతేకాదు.. అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే 50 వేల ఉద్యోగాలు కూడా ఇప్పటివకు దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ జరుగలేదని అన్నారు. తమ ప్రభుత్వంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులు అంతా సంతోషంగా ఉన్నారని తెలిపారు.



# ఎమర్జెన్సీని తలపిస్తున్న రేవంత్ పాలన

మొదటిపేజీ తరువాయి

మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కాలని ప్రయత్నిస్తున్నారని హరీష్ రావు మండిపడ్డారు. పోలీస్ స్టేషన్లన్నీ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులుగా మారిపోయాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో వివిధ వర్గాలు అష్టకష్టాలు పడుతున్నాయని విమర్శించారు. నిరుద్యోగ యువతకు జాబుల గురించి మాట ఇచ్చారో.. అదే నిరుద్యోగుల వీపులు కమిలిపోయేట్టు అశోక్‌నగర్‌లో కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్ధరాత్రి గిరిజనులపై దాడి చేసి జైళ్లల్లో నిర్బంధించారని, రేవంత్ పాలన ఆనాటి ఇందిరమ్మ హయాంలోని ఎమర్జెన్సీని తలపిస్తోందని మండిపడ్డారు. పోలీసులతో రాజ్యమేలిన ఏ ప్రభుత్వమూ మనుగడ సాధించలేదని, ఇందిరమ్మ లాంటివాళ్లను కూడా కూకటివేళ్లతో ప్రజలు పెకిలించి వేశారని గుర్తు చేశారు. ఇక పోలీసుల తీరుపైనా హరీష్ రావు ఘాటుగా విమర్శలు గుప్పించారు. ఎఫ్ఐఆర్‌లు పోలీస్ స్టేషన్లలో కాకుండా గాంధీభవన్‌లో తయారవుతున్నాయని, ఏ సెక్షన్లు పెట్టాలి.. ఎవరిని అరెస్టు చేయాలో గాంధీభవన్ నుంచి ఆదేశాలు వస్తున్నాయని విమర్శించారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదన్న విషయం రేవంత్ గుర్తుంచుకోవాలన్నారు.

**ఏడాది పాలనలో ఒక్క మంచి పనైనా లేదు..**

సీఎం రేవంత్ రెడ్డి ఏడాది పాలనలో రాష్ట్రంలో ఎవరు కూడా బాగుపడలేదని హరీష్ రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఏడో గ్యారంటీగా రాజ్యాంగ ఉల్లంఘనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వతం కాదని, పోలీసులు రాజ్యాంగానికి, చట్టానికి లోబడి పనిచేయాలని హెచ్చరించారు. కానీ, రేవంత్‌రెడ్డి ఆదేశాలతో పని చేస్తే భవిష్యత్‌లో ఇబ్బంది పడేది ఖాకీలేనని, ప్రతిపక్షంపై సీఎం పగబట్టినట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజాపాలన కాదు.. రాక్షస పాలన కొనసాగుతోందని ఘాటుగా విమర్శించారు. కాగా, బీఆర్ఎస్ నేత కౌశిక్ రెడ్డి అరెస్టును మాజీ మంత్రి హరీష్ అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, నేతలకు మధ్య వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలోనే హరీష్ రావును సైతం పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగాయి.

**అరెస్టుపై హైకోర్టులో స్టే..**

మరోవైపు.. హరీశ్‌రావు అరెస్టుపై హైకోర్టు స్టే విధించింది. తన అరెస్టును సవాల్ చేస్తూ హైకోర్టులో ఆయన క్వాష్ పిటిషన్ వేశారు. దీనిపై విచారించిన హైకోర్టు.. పంజాగుట్టలో నమోదైన కేసులో హరీశ్‌రావును అరెస్టు చెయ్యవద్దని సూచించింది. కావాలంటే.. నోటీసులు ఇచ్చి విచారించుకోవచ్చని జస్టిస్ లక్ష్మణ్ తీర్పులో స్పష్టంగా పేర్కొన్నారు. హైకోర్టు నిర్ణయంపై బీఆర్ఎస్ నేతలు సంతోషం వ్యక్తం చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీకి ఈ తీర్పు చెంపపెట్టు అని పేర్కొంటున్నారు.

# కేసీఆర్.. నీ పెద్దరికం నిలబెట్టుకో

మొదటిపేజీ తరువాయి

ముందుకెళ్తున్నాం. దీనికి ప్రతిపక్షాలు కొంత సమయం ఇచ్చి సహకరించాలి. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రిప్రజెంటేషన్ ఇచ్చి సమస్యలపై చర్చించేవారు. ఆ తర్వాత వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు చంద్రబాబు కూడా అదే తరహాలో ప్రభుత్వానికి సూచనలు చేసేవారు. లోపాలను సరిదిద్దుకోవాలని చెప్పేవారు.

**మీ పిల్లలను మాపైకి ఉసిగొల్పడం న్యాయమా..?**

ఉమ్మడి రాష్ట్రంలో మంచి సంప్రదాయం ఉండేది. సభలో కొన్ని అంశాలను చర్చించి.. ఆ తర్వాత ప్రజల సమస్యలపై ప్రత్యక్షంగా అప్పటి మంత్రులను కలిసేవాళ్లం.. నిధులు రాబట్టుకునేవాళ్లం. గత పదేళ్లు ఆ అవకాశం కల్పించలేదు.. సచివాలయానికే రాలేదు. పదేళ్లు మీరేం చేశారని మేం అడగటం లేదు.



ప్రజలు అన్నీ గమనించే బీఆర్ఎస్‌ను అధికారానికి దూరం చేశారు. ఇప్పటికైనా మీ ఆలోచనా విధానంలో మార్పు రావాలి. మీ విధానమేంటి? ఆలోచనేంటి? ఈ ప్రభుత్వమే నడవొద్దా? ప్రజలకు సంక్షేమం చేపట్టొద్దా? రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లాల్సిన అవసరం లేదా? మీరు సభకే రావడం లేదు. దీన్ని రాష్ట్ర ప్రజలు ఏవిధంగా అర్థం చేసుకోవాలి? మీ అనుభవం, చతురతను ఉపయోగించి పాలకపక్షానికి సూచనలు చేయండి. ఏ సూచనా చేయకుండా అడ్డుకుంటామనే విధానంలో ఉండటం తెలంగాణకు మంచిదా? మీ పార్టీ నేతలు తెలియక ఏదైనా అన్నప్పుడు ఇది మంచి పద్ధతి కాదని చెప్పాలి కదా! మీ పిల్లలిద్దరినీ మాపైకి ఉసిగొల్పి ఎందుకిలా చేస్తున్నారు? ఎందుకు పెద్దరికం నిలబెట్టుకోవడం లేదు?'' అని కేసీఆర్‌ను ప్రశ్నించారు.

ప్రజాపాలన ఉత్సవాలకు రండి..

ఈనెల 7, 8, 9 తేదీల్లో ప్రజాపాలన ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు సీఎం తెలిపారు. సచివాలయ ప్రాంగణం, నెక్లెస్‌రోడ్డులో వేడుకలు నిర్వహిస్తామన్నారు. 3 రోజుల పాటు పండగ వాతావరణంలో ఇవి జరుగుతాయని.. ఈ వేడుకలకు విపక్ష నేతలనూ ఆహ్వానిస్తామని చెప్పారు. కేసీఆర్, బండి సంజయ్‌లకు ఆహ్వానాలు పంపిస్తాం. ప్రజలు, నాయకులు ఈ ఉత్సవాల్లో పాల్గొనాలి. ఈనెల 9 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తాం. దీనికి సంబంధించిన సూచనలు ఏమైనా ఉంటే అక్కడ చెప్పాలని రేవంత్ సూచించారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి బెయిల్

**రూ.5వేల జరిమానా వేసిన జడ్జి**

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

బీఆర్ఎస్‌ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి బెయిల్ లభించింది. రూ.5వేల జరిమానాతో పాటు రెండు షూరిటీలతో న్యాయమూర్తి బెయిల్ మంజూరు చేశారు. బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో పోలీసుల విధులకు ఆటంకం కలిగించారంటూ సీఐ రాఘవేంద్ర ఫిర్యాదు మేరకు కౌశిక్‌రెడ్డితో పాటు ఆయన 20 మంది అనుచరులపై కేసు నమోదు అయింది. గురువారం ఉదయం కౌశిక్‌రెడ్డి పోలీసులు అరెస్టు చేసి బంజారాహిల్స్ పీఎస్‌కు తరలించారు. అనంతరం ఉస్మానియా ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు. రాత్రి జడ్జి ఎదుట ప్రవేశ పెట్టారు. విచారణ అనంతరం కౌశిక్‌కు న్యాయమూర్తి బెయిల్ మంజూరు చేశారు.

# ఆటో రామ్‌ప్రసాద్‌కు సీరియస్

మొదటిపేజీ తరువాయి

తుక్కుగూడ సమీపంలో ఆటో రాంప్రసాద్ ముందున్న కారు సడెన్ బ్రేక్ వేయడంతో ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తోంది. ఈ తరుణంలోనే... జబర్దస్త్ కమెడియన్ కారును వెనక నుంచి ఆటో ఢీకొట్టడం, ఆ తర్వాత రాంప్రసాద్ కారు ముందు ఉన్న మరో కారుని ఢీకొట్టినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో రాంప్రసాద్‌కి గాయాలు అయ్యాయని తెలుస్తోంది. అతన్ని వెంటనే అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాద ఘటనపై ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా ఈ విషయం తెలుసుకున్న అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. ఆటో రాం ప్రసాద్ త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు.

జబర్దస్త్ కామెడీ షోతో బాగా ఫేమస్ అయిన కమెడియన్లలో ఆటో రామ్ ప్రసాద్ ఒకరు. తన ఆటో పంచులతో బుల్లితెర ఆడియెన్స్‌ను కడుపుబ్బా నవ్విస్తున్నాడీ స్టార్ కమెడియన్. ముఖ్యంగా సుడిగాలి సుధీర్, గెటప్ శీనులతో కలిసి రాంప్రసాద్.. జబర్దస్త్ వేదికపై చేసిన హంగామా అంతా ఇంతా కాదు. సుధీర్, గెటప్ శీను జబర్దస్త్ నుంచి బయటకు వెళ్లిపోయినప్పటికీ ఇప్పటికీ టీమ్ లీడర్‌గా కొనసాగుతున్నాడు రాం ప్రసాద్. అలాగే శ్రీదేవి డ్రామా కంపెనీతో పాటు పలు టీవీషోల్లోనూ సందడి చేస్తున్నారు. ఇక వెండితెరపై కూడా అప్పుడప్పుడు మెరుస్తున్నాడీ స్టార్ కమెడియన్. ఆ మధ్యలో సుధీర్, గెటప్ శీనులను హీరోలుగా పెట్టి రాం ప్రసాద్ ఓ సినిమా కూడా తీయనున్నాడని వార్తలు వచ్చాయి. ఓ మంచి కామెడీ ఎంటర్ టైనర్ సినిమాను ప్లాన్ చేస్తున్నట్లు ప్రచారం జరిగింది. నిర్మాతలకు కథ నచ్చితే త్వరలోనే తమ సినిమాను అధికారికంగా పట్టాలెక్కిస్తానని ఆటో రాం ప్రసాద్ కూడా ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు.

# ఆరు గ్యారెంటీల్లో అమలు చేసిందెన్ని?

మొదటిపేజీ తరువాయి

హామీలను ఏడాదికాలంగా కాంగ్రెస్ అమలు చేయలేదన్నారు. అబద్ధపు ప్రచారాలతో బాధ్యత రహితంగా పని చేస్తుందని విమర్శించారు. అధికారంలోకి రాగానే వంద రోజుల్లో ఆరు హామీలను పూర్తి అమలు చేస్తామని రాహుల్ గాంధీ, సోనియా గాంధీ తెలంగాణ ప్రజలకు లేఖ రాశారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ చతికిల పడిందన్నారు. వంద రోజులు పూర్తయ్యాయని.. 200 రోజులు దాటిపోయాయి.. ఎల్లుండితో 365 రోజులు పూర్తికానున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఏడాది తర్వాత వాళ్లకు మరోసారి జ్ఞాపకం చేసేందుకే బీజేపీ హైదరాబాదులో సభ నిర్వహిస్తుందని వెల్లడించారు. తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ఎలా మోసం చేసిందో ప్రజలకు వివరిస్తామని చెప్పారు.అలాగే దేశంలో బొగ్గు గనుల గురించి కిషన్ రెడ్డి మాట్లాడారు. భారత దేశంలో కోల్ సెక్టార్ అనేక సంస్కరణలు తెస్తున్నట్లు చెప్పుకొచ్చారు. “2014లో ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టాక కోల్ సెక్టార్ మొత్తం పారదర్శకంగా నడుస్తోంది. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు, పార్టీ కోశాధికారి ఒక తెల్ల కాగితంపై పేర్లు రాసి ప్రధాన మంత్రికి పంపేవారు. నచ్చిన వాళ్లకు ఇచ్చిన వాళ్లకు కోల్ మైన్స్ ను అప్పజెప్పేవాళ్లు. సుప్రీంకోర్టు ఆదేశాలతో కూల్ సెక్టర్లు అనేక సంస్కరణలను తీసుకువచ్చి పారదర్శకంగా ఆక్షన్ నిర్వహిస్తున్నాం. దేశ అవసరాలకు అనుగుణంగా కోల్ ప్రొడక్షన్ చేస్తున్నాం. రానున్న రోజుల్లో కోల్ ప్రొడక్షన్ పెంచి, ఇంపోర్ట్ కోల్ తగ్గించాలన్నది మా లక్ష్యం. ఈ ఏడాది 1080 మెట్రిక్ టన్నుల కోల్ ఉత్పత్తిని టార్గెట్ పెట్టుకున్నాం. పారదర్శకంగా కోల్ బ్లాక్ ల ఆక్షన్ నడుస్తుంది.” అని కేంద్ర మంత్రి వివరించారు..

# పీఎస్ఎల్‌వీసీ59 ప్రయోగం సక్సెస్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

పీఎస్ఎల్‌వీసీ59 గురువారం నిప్పులు చిమ్ముతూ నింగిలోకి దూసుకెళ్లింది. శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్)లో వాహక నౌకను సాయంత్రం 4.04 గంటలకు లాంచ్ చేయగా విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశించింది. ప్రోబా3 ఉపగ్రహాలను విజయవంతంగా నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టగలిగినట్లు ఇస్రో ఛైర్మన్ ఇస్రోఛైర్మన్ ఎస్. సోమ్‌నాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రోబా శాస్త్రవేత్తలకు అభినందనలు చెప్పారు. ఎన్ఎస్ఐఎల్ భాగస్వామ్యంతో ఈ ప్రయోగం చేపట్టామన్న ఆయన.. పీఎస్ఎల్‌వీకి మరిన్ని అవకాశాలు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

సూర్యుడి బయట వాతావరణంపై పరిశోధనలు చేయడం ఈ ప్రాజెక్టు ఉద్దేశం. ఇందుకోసం అవి పరస్పరం సమన్వయంతో ఒక క్రమపద్ధతిలో భూకక్ష్యలో విహరిస్తాయి. ఈ తరహా ప్రయోగాన్ని చేపట్టడం ప్రపంచంలోనే ఇది మొదటిసారని ఈఎస్ఏ తెలిపింది. దీంతోపాటు డిసెంబరులో స్పేటెక్స్ పేరుతో పీఎస్ఎల్‌వీసీ60 ప్రయోగం ఉంటుందని ఇస్రోఛైర్మన్ ప్రకటించారు. ఈ ఉపగ్రహంతోనే ఆదిత్య ఎల్ 1 సోలార్ మిషన్ కొనసాగుతుందన్నారు. ఐరోపా 'ఈఎస్ఏ'కు చెందిన ప్రోబా3తో పాటు మరి కొన్ని చిన్న ఉపగ్రహాలను పీఎస్ఎల్‌వీసీ59 రాకెట్ ద్వారా ఇస్రో ప్రయోగించింది. ప్రోబా 3లో రెండు ఉపగ్రహాలు ఉన్నాయి. వీటి బరువు 550 కిలోలు ఉన్నట్లు శాస్త్రవేత్తలు వెల్లడించారు.

# మున్సిపాలిటీల్లో గ్రామాల విలీనం ఖాయం

- గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన హైకోర్టు
- పట్టణ ప్రాంతాలుగా మారనున్న 51 గ్రామాలు
- విలీనంపై దాఖలైన పిటిషన్లు కొట్టేసిన హైకోర్టు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

హైదరాబాద్‌ను ఆనుకొని ఉన్న గ్రామాలను పురపాలికల్లో విలీనం చేసేందుకు మార్గం సుగమమైంది. సమీపంలోని గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీల్లో రాష్ట్ర ప్రభుత్వం విలీనం చేయడాన్ని హైకోర్టు సమర్థించింది. గ్రామ పంచాయతీలను పురపాలికల్లో విలీనం చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను కొట్టేసిన హైకోర్టు, ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ ప్రకారం విలీనం జరిగిందని చెప్పింది. పాలనలో భాగంగా చట్టాలు తెచ్చే అధికారం అసెంబ్లీకి ఉందని పేర్కొంది. రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లోని 51 గ్రామపంచాయతీలను ఇటీవల పురపాలికల్లో విలీనం చేశారు.

పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ పలు పిటిషన్లు దాఖలు కాగా ఇవాళ సీజే ధర్మాసనం తీర్పు వెలువరించింది. ఓఆర్ఆర్ పరిధి లోపల, ఓఆర్ఆర్‌ను అనుకొని ఉన్న 51 గ్రామపంచాయతీలను మున్సిపాలిటీల్లో విలీనం చేస్తూ సెప్టెంబర్ 3న ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. ఈ మేరకు గెజిట్ విడుదల చేసిన రాష్ట్ర సర్కారు శరవేగంగా హైదరాబాద్ అభివృద్ధి చెందుతుండటంతో పాలనా సౌలభ్యం కోసం ఆ నిర్ణయం తీసుకుంది. సర్పంచులు, పాలకవర్గం పదవి కాలం ముగియడం, ప్రత్యేక అధికారుల పాలనలో ఉండగానే 2019 పురపాలక చట్టానికి సవరణ చేస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చింది.

పట్టణ ప్రాంతంగా ఔటర్ రింగు రోడ్డు పరిధి.. రంగారెడ్డి జిల్లా పరిధిలో 12 గ్రామాలను 4 మున్సిపాలిటీల్లో కలపగా అత్యధికంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని 28 గ్రామాలను 7 మున్సిపాలిటీల్లో విలీనం చేశారు. సంగారెడ్డి జిల్లా పరిధిలో 11 గ్రామాలను అక్కడి రెండు మున్సిపాలిటీల్లో విలీనం చేశారు. గ్రామ పంచాయతీల విలీనంతో ఔటర్ రింగు రోడ్డు పరిధి మొత్తం పూర్తి పట్టణ ప్రాంతంగా మారనుంది. రంగారెడ్డి జిల్లా పరిధిలోని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలో బాచారం, గౌరెల్లి, కుత్బుల్లాపూర్, తారామతిపేట శంషాబాద్ మున్సిపాలిటీలో బహదూర్‌గూడ, పెద్ద గోల్కొండ, చిన్నగోల్కొండ, హమీదుల్లానగర్, రషీద్‌గూడ, ఘంసీమిగూడ విలీనం కాగా నార్సింగి పురపాలికలో మీర్జాగూడ గ్రామపంచాయతీ విలీనమైంది. తుక్కుగూడ మున్సిపాలిటీలో హర్షగూడను విలీనం చేస్తున్నట్లు సర్కారు ప్రకటించింది. మేడ్చల్ మున్సిపాలిటీలో పూడూరు, రాయిలాపూర్, దమ్మాయిగూడ మున్సిపాలిటీలో కీసర, యాద్గిరిపల్లి, అంకిరెడ్డిపల్లి, చీర్యాల, నర్సపల్లి, తిమ్మాయిపల్లి, నాగారం మున్సిపాలిటీలో బోగారం, గోదాముకుంట, కరీంగూడ, రాంపల్లి దాయార పంచాయతీలు పోచారం పురపాలికలో వెంకటాపూర్, ప్రతాపసింగారం, కొర్రెముల, కాచివాని సింగారం, చౌదరిగూడను విలీనం చేశారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీల్లో అంకుషాపూర్, ఔషాపూర్, మాదారం, ఏదులాబాద్, ఘనాపూర్, మర్పల్లిగూడల విలీనం చేశారు.

# ఫడ్నవీస్ అనే నేను..

మొదటిపేజీ తరువాయి

యూపీ సీఎం యోగీ ఆదిత్యనాథ్, బిహార్ సీఎం నితీష్ కుమార్ సహా పలువురు సీఎంలు, కేంద్రమంత్రులు హాజరయ్యారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఫడ్నవీస్.. తొలి సంతకం అనారోగ్యానికి గురైన ఓ వ్యక్తికి ఆర్థిక సాయం అందించే ఫైలుపై సంతకం చేశారు. పుణెకు చెందిన చంద్రకాంత్ అనే వ్యక్తి బోన్‌మ్యారో మార్పిడి చికిత్స కోసం ఎదురుచూస్తుండగా సీఎం సహాయ నిధుల నుంచి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించనున్నారు.

దేవేంద్ర ఫడ్నవీష్ మాట్లాడుతూ.. రానున్న ఐదేళ్లలో ప్రజలకు స్థిరమైన పాలన అందిస్తామని చెప్పారు. తన సారథ్యంలో కొలువుదీరిన ప్రభుత్వంలో ప్రజలు రాజకీయ మార్పును చూస్తారని చెప్పారు. ప్రతీకారాలేమీ ఉండవన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజల తీర్పు వారి ఆకాంక్షలు, ప్రేమకు అద్దం పడుతున్నాయని, సామాజిక, మౌలిక, పారిశ్రామిక రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని చెప్పారు. ఇక



డిసెంబర్ 7 నుంచి మూడు రోజుల పాటు ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి డిసెంబర్ 9న స్పీకర్ ఎన్నిక చేపడతామన్నారు. గత రెండున్నరేళ్లలో మహారాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేశాం. ఇప్పుడూ అలాగే కృషిచేస్తాం. మా డైరెక్షన్, స్పీడ్ అలాగే ఉంటుంది. మ్యానిఫెస్టోలో ఇచ్చిన మేరకు హామీలు పూర్తి చేస్తామన్నారు. మంత్రి పదవులను దాదాపు ఖరారు చేశాం. ఇంకా కొంత మిగిలి ఉంది. క్యాబినెట్ విస్తరణ, శాఖల కేటాయింపుపై చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

# మంత్రి ఉత్తమ్ ఫోన్ ట్యాప్ చేస్తున్నారు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక మంత్రి అయిన ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోన్‌ను కొందరు ట్యాప్ చేస్తున్నారంటూ బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి ఉత్తమ్ అలర్ట్‌గా ఉండాలని కూడా హెచ్చరించారు. గురువారం నాడు తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డితో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి ప్రాణభయం ఉన్నదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్నాయకుల ఫోన్లతో పాటు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నారని కీలక ఆరోపణలు చేశారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో భయానక పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. రాజ్యాంగ హక్కులు కాపాడాల్సిన పోలీసులు, సీఎం రేవంత్ రెడ్డికి కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. గాంధీ భవన్ నుంచి ఆదేశాలు వచ్చాకే కేసులు నమోదు అవుతున్నాయని అన్నారు. సీఎం సోదరులు రాష్ట్రంలో రాజ్యాంగేతర శక్తులుగా మారుతున్నారని ఆర్ఎస్పీ తెలిపారు. రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండటం ప్రజల దౌర్భాగ్యమని కీలక వ్యాఖ్యలు చేశారు. ఓటుకు నోటు కేసులో జైలుకు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి హోంమంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉండటం బాధాకరమైన విషయమని తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు, రైతుల పక్షాన పోరాడుతున్న హరీష్ రావుపై కావాలనే అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 9 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో అధికార కాంగ్రెస్ పార్టీని ఉతికి ఆరేస్తామని హరీష్ రావు ప్రకటన చేయగానే అరెస్టులు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

గత 25 రోజులుగా పట్నం నరేందర్ రెడ్డిని జైల్లో పెట్టారు.. ఆయన్ను కొడంగల్ నియోజకవర్గ ప్రజలకు దూరం చేశారని అన్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు హాస్యాస్పదమని తెలిపారు. కౌశిక్ రెడ్డి ప్రాణాలకు ప్రమాదం ఉన్నదని నాతో అనేకసార్లు చెప్పారని గుర్తుచేశారు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అనుచరులు చంపుతారని నాతో అనేకసార్లు చెప్పారని అన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
06.12.2024
హైదరాబాద్
epaper:vishalabharathi.com
www.vishalabharathi.com
3
vishalabharathi Telugu Daily

# హరీష్ రావు, కౌశిక్ రెడ్డిల అక్రమ అరెస్టును ఖండించిన శ్రావణ్ కుమార్

సైదాపూర్, విశాల భారతి

యువ ఎమ్మెల్యేపై అక్రమ కేసు పెట్టారని పరామర్శించడానికి వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావుని అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు రుద్రారపు శ్రావణ్ కుమార్ అన్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని.. ప్రజాస్వామ్యంలో ఒక ఎమ్మెల్యే ఫోన్ ట్యాపింగ్ చేయడం దురదుష్టకరం అని అన్నారు. రేవంత్ రెడ్డి పాలన పైన దృ ష్టి పెట్టాలి అని అన్నారు. కాని పాలన చేతగాక ప్రతిపక్ష నాయకుల పైన అక్రమ కేసులు పెట్టించి అరెస్టు చెయడం అప్రజాస్వామికం అని తెలిపారు. మీ అరెస్టులకు బెదిరింపులకు బిఆర్ఎస్ పార్టీ భయపడదు అని హెచ్చరించారు. మీరు ఇచ్చిన హామీలు నెరవేరేవరకు ప్రజా క్షేత్రంలో నిలదీస్తూనే ఉంటామన్నారు. అరెస్టు చేసినా మా నాయకులను వెంటనె విడుదల చేయాలన్నారు. రాష్ట్ర బీఆర్ఎస్ కార్యకర్తలు మొత్తం మా నాయకుల కోసం పొరాటం చేస్తమన్నారు. మీ హామీలు అమలు చేయించే క్రమంలో జైల్ కి అయిన పోవడానికి సిద్దంగా ఉన్నమన్నారు.





# సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

బాల్కొండ, విశాల భారతి

ముప్కాల్ మండలం గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మగ్గిడి ముత్యం రెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుకొవడం చాలా ఆనందంగా ఉందన్నారు. రైతు పండగ సందర్భంగా రైతు ఋణ మాఫీ, సన్న రకాల వడ్లకు క్వింటాలకు 500 బొనస్, రైతులకు డ్రిప్ లు ఇవ్వడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు సంక్షేమం అందించడమే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముప్కాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మగ్గిడి ముత్యం రెడ్డి,పిసిసి డెలిగేట్ చంద రవి, నాయకులు ముత్తెన్న,శ్రీనివాస్ రెడ్డి, రాములు ,మల్లా రెడ్డి,మొహన్,ప్రవీన్, సుభాష్ రెడ్డి,విజయ్,రవి,మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా జరుపుల విజయ్ నాయక్

డోర్నకల్, విశాలభారతి:



ఇటీవల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో బుధవారం వెలువడిన ఫలితాలలో మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మరిపెడ మండలం వీరారం బాల్య తండా గ్రామం జరుపుల తండాకు చెందిన యువ కాంగ్రెస్ నాయకుడు జరుపుల విజయ్ నాయక్ గెలుపు పొందినట్లు తెలిపారు. విజయ్ నాయక్ మాట్లాడుతూ నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్క యువ ఓటర్లకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నా యొక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న, అదేవిధంగా జిల్లా స్థాయిలో, అసెంబ్లీ స్థాయిలో, మండల స్థాయిలో వివిధ స్థానాల్లో గెలిచిన యువజన కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న, అదేవిధంగా ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసన సభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఆశీస్సులు అందించాలని వారికి నా ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు. వారి ఆదేశానుసారం నీబద్ధతతో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో వస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందేలా చూస్తూ రాష్ట్ర, జిల్లా, మండల నాయకుల సహకారంతో నిరంతరం కాంగ్రెస్ పార్టీకి పాటుపడతానని తెలుపుతున్న ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని తెలిపినారు.



# అశోకు యాదవ్ ని సన్మానించిన తీగల గిరిధర్ రెడ్డి

నూతనకల్, విశాలభారతి:

మండల యువజన కాంగ్రెస్ అద్యక్షులుగా పసుల అశోక్ యాదవ్ ఎన్నికైన సందర్భంగా తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తీగల గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కారింగుల యాకసాయిలు, బత్తుల నాగమల్లు , సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొల్క సైదులు యాదవ్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,కిసాన్ సేల్ మండల అద్యక్షులు ఉప్పుల పాపయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎంపిటీసీ వెంకన్న, బాణాల సుదర్శన్ రెడ్డి, మల్లారెడ్డి,తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి

సూర్యాపేట, విశాల భారతి

దేశంలో ఆందోళన కలిగించే స్థాయిలో మహిళలపై దాడులు, హత్యలు, హత్యాచారాలు జరుగుతున్నాయని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి అన్నారు. గురువారం 1వ వార్డు కుడ కుడ హైస్కూల్ లో అంతర్జాతీయ హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమినార్ కు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా మహిళలపై దాడులు పెరిగాయి అన్నారు. వయసుతో సంబంధం లేకుండా లైంగిక దాడులు, హత్యలు, అత్యాచారాలు వేధింపులు ఆందోళన కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల పని ప్రదేశాలలో ఫిర్యాదుల బాక్సులు పెట్టాలని సుప్రీంకోర్టు చెప్పిన నేటికీ ఆచరణలో అమలు కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు కవిత, ఐద్వా జిల్లా కోశాధికారి మేకన బోయిన సైదమ్మ, ఐద్వా జిల్లా నాయకురాలు పిండిగా నాగమణి, ఆవు దొడ్డి భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన సౌకర్యానికి సహకరించాలి

తొర్రూరు, విశాలభారతి:



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన సౌకర్య కల్పనకు స్థానికులు సహకారం అందించాలని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి కోరారు. తొర్రూరు మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన అనుమాండ్ల తిరుపతిరెడ్డిని తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. దాతల సహకారంతో గత కొంతకాలంగా కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం కొనసాగుతుందని, ఈ ఏడాది స్థానిక ఎమ్మెల్యే సహకరించి మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డిని అధ్యాపకులు కోరారు. అధ్యాపకుల విజ్ఞప్తికి చైర్మన్ సమ్మతి తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ. మండలంలోని ఆయా గ్రామాల నుంచి తొర్రూరు పట్టణానికి వచ్చే పేద విద్యార్థులు తెల్లవారుజామున అల్పాహారం, భోజనం చేయకుండా కళాశాలకు హాజరు అవుతారని తెలిపారు. ఖాళీ కడుపుతో తరగతులు వినడం విద్యార్థులకు ఇబ్బందిగా ఉంటుందని, పేద విద్యార్థుల సమస్యను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఏడాది దాతల సహకారంతో మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది స్థానిక ఎమ్మెల్యే, మండల ముఖ్య నాయకులు ఉదారంగా స్పందిస్తే పేద విద్యార్థుల అన్నార్తి తీరుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణ, అధ్యాపకులు ఉప్పలయ్య, మల్లయ్య, రామ్ బ్రహ్మాచారి, శివరామకృష్ణ, అనిత, రాజేష్, రాజు, హనుమాన్ నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఎలెక్టెడ్ ప్రధాన కార్యదర్శికి సన్మానం

చౌటుప్పల్, విశాలభారతి:

పట్టణ కేంద్రంలోని పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎలెక్టెడ్ ప్రధాన కార్యదర్శిగా గెలుపొందినందుకు వారిని చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, శక్తి సూపర్ షి నాయకురాలు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మౌనిక గౌడ్ మాట్లాడుతూ మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ప్రవేశపెట్టిన పథకాలను యువజన కాంగ్రెస్ కార్యకర్తలు తెలియజేయాలని మౌనిక గౌడ్ వారిని ఉద్దేశించి మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో బలిక విజయలక్ష్మి, సుర్కంటి దివ్య రెడ్డి, అనూష, అమల, శ్వేత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా పొన్నం శ్రీకాంత్

నర్సింహులపేట, విశాలభారతి:



ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో అధికారం గా బుధవారం వెలువడిన ఫలితాలలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పొన్నం శ్రీకాంత్ విజయం సాధించాడు. మండలంలోని కష్టపడిన కార్యకర్తలకు వివిధ పదవులు దక్కాయి. శ్రీకాంత్ గత 15 సంవత్సరాలుగా పార్టీ నిర్మాణంలో కృషి చేస్తూ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, గెలుపులో భాగస్వామ్యం అయ్యారు. యువత ఆలోచించి నిర్ణయం తీసుకున్నందుకు అందరికీ శ్రీకాంత్ గురువారం ధన్యవాదాలు తెలిపారు. శ్రీకాంత్ తో పాటుగా ఉపాధ్యక్షులుగా కౌసల్య దేవి పల్లి గ్రామానికి చెందిన ఓరుగంటి శ్రీకాంత్, బొజ్జన్నపేట గ్రామానికి చెందిన ముఖేష్ ,ప్రధాన కార్యదర్శిగా పడమటి గూడెం గ్రామానికి చెందిన కొమ్ములవంచ గ్రామానికి చెందిన ఉపేందర్ గౌడ్, సహాయ కార్యదర్శిగా నిమ్మల శ్రీను, ఎన్నికల్లో అధికారికంగా గెలిచారు.



# ఘనంగా చైర్మన్ యాట గీతా జన్మదిన వేడుకలు

ఆమనగల్లు, విశాల భారతి :

ఆమనగలు మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ జన్మదిన సందర్భంగా పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ కార్యాలయ ఆవరణలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు. మార్కెట్ చైర్మన్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరెన్నో పదవులు రావాలని జగన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జిల్లా నాయకులు కృష్ణ నాయక్, అలీం , ఖాదర్ ,కరీం,ఫరీద్, యూత్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్. మార్కెట్ డైరెక్టర్లు శ్రీశైలం, అజీమ్, సోషల్ మీడియా కన్వీనర్ నాజర్, కండే సాయి, హరిలాల్. బాబా రఫీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందండి

- శ్రీనివాస్ రెడ్డి

ఆమనగల్లు, విశాలభారతి :



సీసీఐ కొనుగోలు కేంద్రాలలో రైతులు పత్తిని విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందలని ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మరో నెలరోజుల పాటు సీసీఐ కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు ఎవరు ఆందోళన చెందవద్దన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాలు మూసి వేస్తున్నారన్న దుష్ప్రచారాన్ని నమ్మి రైతులు మోసపో



# చేంగల్ లో ప్రజాపాలన సంబరాలు

బాల్కొండ, విశాల భారతి

భీమ్‌గల్ మండలం చేంగల్ గ్రామంలో ప్రజాపాలన సంబరాలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నాయకులు, ప్రజలు, మహిళలు సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాది కాలంలో సాధించిన విజయాలు, చేపట్టిన కార్యక్రమాలు, వివిధ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ నరసాపురం జీవన్,గ్రామ శాఖ అధ్యక్షుడు నూతల రమేష్,మండల ట్రెజర్ దుమాల రాజు,బీసీ సెల్ అధ్యక్షుడు అడప్ప రాజేశ్వర్,యూత్ ప్రెసిడెంట్ ఆర్మూర్ రవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వసంత్ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.





# గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

- బాల్కొండ యువజన అధ్యక్షుడు చెపూర్ చరణ్
- భీమ్‌గల్ మండలం యూత్ అధ్యక్షుడు అవినాష్

బాల్కొండ, విశాల భారతి

ఇటివలే జరిగిన కాంగ్రెస్ యూత్ ఎలక్షన్లలో బాల్కొండ నియోజకవర్గం యువజన అధ్యక్షుడుగా భీమ్‌గల్ మండలం గోన్‌గొప్పుల గ్రామానికి చెందిన చెపూర్ చరణ్ ఎన్నికయ్యారు. నియోజకవర్గం యూత్ అధ్యక్షునిగా ఎన్నికైన చరణ్ ను నియోజకవర్గంలోని నాయకులు, యువకులు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యువకులు భారీ ర్యాలీ నిర్వహించి, పటాకులు కలుస్తూ సంబరాలు నిర్వహించారు. తన విజయం కోసం కృషి చేసిన ప్రతిఒక్కరికి చెపూర్ చరణ్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే భీమ్‌గల్ మండలం యువజన అధ్యక్షుడుగా ముచ్కూర్ గ్రామానికి చెందిన బద్దం అవినాష్ గెలుపొందారు. బద్దం అవినాష్ కి ఈ గెలుపు వరుసగా రెండోది. ఈ సందర్భంగా తన గెలుపు కోసం కష్టపడినా ప్రతి యువకునికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని చరణ్, అవినాష్ తెలిపారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
06.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## సీసీ రోడ్డు పనులకు పార్కులో పెండింగ్ పనులకు నిధులు కోరిన కార్పొరేటర్



నాచారం, విశాలభారతి: మల్లాపూర్ డివిజన్ వార్డు కార్యాలయంలో జిహెచ్ఎంసి, కాప్రా సర్కిల్ ఇంజినీరింగ్ అధికారులు డి ఈ రూపా, ఏఈ శ్రవంతి సమీక్ష సమావేశం నిర్వహించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి.ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో ఓల్డ్ మల్లాపూర్ తోపాటు వివిధ కాలనీలల్లో సీసీ రోడ్డు పనులు, ఎలిఫెంట్ సర్కిల్ వద్ద కూడలి అభివృద్ధి, థీమ్ పార్కులో పెండింగ్ పనులకు నిధులు మంజూరుకు తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే వివిధ పనులు టెండర్ దశ పూర్తి చేసుకుని, పనులు మొదలయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్రెడ్డి అధికారులను ఆదేశించారు.



## ఎమ్మెల్యే గాంధీని కలిసిన యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జాకీర్ షరీఫ్ పటేల్

శేరిలింగంపల్లి,విశాలభారతి: యువజన కాంగ్రెస్ శేరిలింగంపల్లి అధ్యక్షుడు జాకీర్ షరీఫ్ గురువారం స్థానిక శాసనసభ్యులు,పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ మేరకు జాకీర్ షరీఫ్ పటేల్ ను ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి అందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని కోరారు. అనంతరం జకీర్ షరీఫ్ పటేల్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ప్రతి ఒక్కరికి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని తెలిపారు.



## మంత్రి దామోదర రాజనర్సింహకు 'కాట' దంపతుల శుభాకాంక్షలు

- ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు
- శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

పటాన్ చెరు,విశాలభారతి: తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహకు కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ దంపతులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి దామోదర రాజనర్సింహ జన్మదినం సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్, ఆయన సతీమణి కాట సుధా రాణి దంపతుల నేతృత్వంలో పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు సంగారెడ్డి పట్టణంలోని మంత్రి నివాసానికి తరలి వెళ్లారు. పుట్టినరోజు జరుపుకున్న మంత్రి దామోదర రాజనర్సింహకు శాలువాతో సత్కరించి, పూలమాలాలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తన రాజకీయ గురువు దామోదర్ రాజనర్సింహకు పుట్టినరోజు సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ ఆలింగనం చేసుకుని ఆప్యాయతను చాటుకున్నారు. పార్టీ కార్యకర్తలు నాయకుల మధ్య మంత్రి దామోదర కేకును కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుధాకర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీహరి, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి, అమీన్ పూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.శశిధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మన్నె రవీందర్, కౌన్సిలర్లు మల్లేష్, యూసుఫ్, శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవస్థానం ఛైర్మన్ బి.సుధాకర్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీకాంత్ రావు, అమీన్ పూర్ లక్ష్మణ్, పెద్ద మల్లేష్, ఎల్లయ్య, మాజీ వార్డు సభ్యులు ప్రకాష్, రవీందర్, గోపాల్ రెడ్డి, చుక్కా రెడ్డి, రామచంద్రారెడ్డి, ప్రవీణ్, వాణి నగర్ మహేష్ గౌడ్, కృష్ణా యాదవ్, అనిల్ గౌడ్, దీపక్, భిక్షపతి, సాయి కాలని మల్లేష్, రాము, యాదులు, శ్రీకాంత్ మరియు కె.ఎస్.జి సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీలకే ప్రజానీకం మొగ్గు

- సంతకాల సేకరణ విజయవంతం
- మున్సిపాలిటీని పంచాయతీగా మార్చాల్సిందే
- సామాజిక కార్యకర్త లాయర్ కర్నే రవి

మణుగూరు, విశాలభారతి: మున్సి పాలిటీని మణుగూరు గ్రామ పంచాయతీగా మార్చాలని ప్రముఖ సామాజిక కార్యకర్త లాయర్ కర్నె రవి ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ సెంటర్ లో చేపట్టిన సంతకాల సేకరణ విజయవంతమైంది. తొలుత రవి నేతృత్వంలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్, కొమరం భీమ్, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజానీకం పెద్ద ఎత్తున తరలివచ్చి మున్సిపాలిటీని విలీనం చేసి గ్రామ పంచాయతీల ఏర్పాటుకు మద్దతు పలికారు. వివిధ రాజకీయ పక్షాల నేతలు, ప్రజా సంఘాలు, కుల సంఘాల నేతలు, సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని తమ సంపూర్ణ మద్దతును తెలిపారు.అనంతరం రవి మాట్లాడుతూ గత పాలకుల అనాలోచిత విధానాల వల్ల అన్నారం, చిన్నరాయి గూడెం, కమలాపురం, వంటి అనేక గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేశారని, నాటి పాలకులు తమ స్వాలభ కోసం మున్సిపాలిటీకి అనేక కిలోమీటర్ల పరిధిలో గ్రామాలను కలిపి మణుగూరు మున్సిపాలిటీ ఏర్పాటు చేశారని, ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపాలిటీల్లో గిరిజన గ్రామాలలను విలీనం చేయడంపై అయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీల ఏర్పాటుతో గ్రామాలలో అభివృద్ధి కుంటుపడి పన్నులు పెరుగాయని, పేదల బతుకులు దుర్భరంగా మారాయన్నారు. ఉపాధి హామీ పథకం అనేక అభివృద్ధి ఫలాలు పేదలకు దక్కకుండా చేశారన్నారు. గ్రామస్తుల అభిప్రాయాలు తీసుకోకుండా మున్సిపాలిటీల్లో గ్రామాలను ఎలా కలిపారని ప్రశ్నించారు. ఇప్ప టికే మున్సిపాలిటీలో కలిపిన గ్రామాలను ప్రత్యేక పంచాయతీలుగా ప్రకటించాలని, చారిత్రక చరిత్ర కలిగిన మణుగూరు ను ప్రత్యేక పంచాయతీగా ప్రకటించా లన్నారు.లేనిచో భవిష్యత్తులో తమ ఉద్యమం ఆగబోదని హెచ్చరించారు.





## ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అధ్వర్యంలో..

## అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

- అయ్యప్ప శరణుఘోషతో మారుమోగిన జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్
- వేలాదిగా తరలివచ్చిన అయ్యప్ప స్వాములు
- భక్త సంద్రంలో ముంచిన భజన గీతాలహరి



పటాన్ చెరు,విశాలభారతి: స్వామియే శరణమయ్యప్ప..హరి హరి వాసనే..శరణమయ్యప్ప అంటూ వేలాది మంది అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ మార్మోగింది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఆద్యంతం ఆధ్యాత్మికత ఉట్టిపడేలా.. దేవత మూర్తుల ఉత్సవ విగ్రహాలతో ప్రాంగణం మొత్తం శోభాయమానంగా తీర్చిదిద్దారు. శబరిమలై అయ్యప్ప స్వామి దేవాలయం నుండి వచ్చిన ప్రత్యేక పూజారులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పడిపూజ కార్యక్రమాలు మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్విరామంగా కొనసాగాయి. ప్రత్యేకమైన మండపం ఏర్పాటు చేసి సర్వంగా సుందరంగా రంగురంగుల పువ్వులతో అలంకరించారు. ముందుగా శ్రీ విఘ్నేశ్వర, శ్రీ సుబ్రమణ్యస్వామి, శ్రీ అయ్యప్ప చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీఅయ్యప్ప స్వామి విగ్రహానికి పాలాభిషేకం, నెయ్యాభిషేకం, నిర్వహించారు. పదునెట్టంబడిపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వాముల పెటతుల్లి భక్తులను ఆకట్టుకుంది. అనంతరం పదునెట్టంబడిపై దీపాలు వెలిగించారు.సుమారు 10 వేల మంది భక్తులు కార్యక్రమానికి హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, వివిధ పార్టీల రాష్ట్ర నాయకులు, అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, వివిధ శాఖల అధికారులు, భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు, వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన ఎం.డి సలీంకు శుభాకాంక్షలు తెలిపిన శేరి సతీష్ రెడ్డి

కూకట్ పల్లి, విశాలభారతి: యువజన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో కూకట్పల్లి నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎం.డి సలీం ఎన్నికల్లో గెలుపొందారు.యువజన మేడ్చల్ జిల్లా ఎన్నికల్లో ఆరిఫ్ వైస్ ప్రెసిడెంట్ గా మేడ్చల్ జిల్లా సెక్రెటరీగా కృష్ణ,యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన వారికి శేరి సతీష్ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతాని కోసం మరింత కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ చేపట్టే సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎండి యువజన కాంగ్రెస్ నాయకులకు శేరి సతీష్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో జవహర్ బాల్ మంచ్ స్టేట్ కోఆర్డినేటర్ జిట్టా సునీల్ యాదవ్, 1 1 5 డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మొయిజ్, చంద్రశేఖర్, రాహుఫ్ తదితరులు పాల్గొన్నారు.



## అపరిచితులు తారసపడితే సమాచారం ఇవ్వండి

- ఏడూళ్ళ బయ్యారం సిఐ వెంకటేశ్వరరావు
- గోదావరి సరిహద్దు గ్రామాల్లో ముమ్మర తనిఖీలు

పినపాక, విశాలభారతి: మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో మండలంలో అపరిచిత వ్యక్తులు, అనుమానితులు, తారసపడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఏడూళ్ళ బయ్యారం సిఐ వెంకటేశ్వరరావు సూచించారు. గురువారం గోదావరి సరిహద్దు గ్రామాలైన చింతల బయ్యారం, రావిగూడెం గ్రామాల్లో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. స్థానికులతో మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ,కొత్త వ్యక్తులు గోదావరి దాటి వచ్చిన వారికి ఆశ్రయం కల్పించవద్దని హెచ్చరించారు. రాత్రి వేళల్లో పడవలు నడపకూడదని సూచించారు. సందర్భంగా చేగర్శల, ఐలాపురం, వెంకట్రావు పేట గ్రామాల కూడళ్ల వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. అనుమానితుల సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. టిజిపీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

- కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి

మేడిపల్లి,విశాలభారతి: పీర్జాదిగుడా మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపారు. అనంతరం సాయి సురక్ష వృద్ధ ఆశ్రమంలో పండ్లు మరియు బ్రెడ్ ప్యాకెట్స్ లను వృద్ధులకు అందించారు ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ,కార్పొరేటర్లు మహేష్ ,మధుసూదన్ రెడ్డి , మాధావిరఘుపతి రెడ్డి ,కో ఆప్షన్ నదియజవిద్ ఖాన్ , కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి రఘువర్ధన్ రెడ్డి ,మహిళ అధ్యక్షురాలు నిర్మల మరియు బిఆర్ఎస్ పార్టీ పెద్దలు, కార్యకర్తలు,పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

- మండల అధ్యక్షుడు అయినాల వెంకన్న
- మండల ఉపాధ్యక్షులు తప్పెట్ల సురేష్



డోర్నకల్, విశాలభారతి: మండలంలో ఎంఎస్పి జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ ఆధ్వర్యంలో మరిపెడ మండలం ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నికయ్యారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గా అయినాల వెంకన్న ఉపాధ్యక్షు తప్పెట్ల సురేష్ అధికార ప్రతినిధిగా మాతంగి వినయ్ ప్రధాన కార్యదర్శి రాంపంగు యశ్వంత్ . సహాయ కార్యదర్శి గా . దాసరి యాకన్న . కార్యదర్శి దాట్ల వీరన్న. ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ నాయకులు వేముల సూరన్న మున్నూరు కాపు ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి బుర్ర బిక్షపతి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుపల్లి అనిల్ కుమార్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుల శాగంటి రమేష్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇలుగు రవి దూడపాక వెంకన్న పట్ల మల్లయ్య మంద వెంకన్న తప్పెట్ల విజయ్ తప్పెట్ల వెంకన్న వివిధ గ్రామాల అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
06.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
5
vishalabharathi Telugu Daily



## తెలంగాణ రాష్ట్ర శాసనసభను సందర్శించిన 120 మంది విద్యార్థులు



**కూకట్ పల్లి, విశాలభారతి:**
జవహర్ బాలమంచ్ సంస్థ ఆద్వర్యంలో ఎడ్యుకేషన్ టూర్ లో భాగంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభను 120 మంది విద్యార్థిని విద్యార్థులు సందర్శించారు.ఈ సందర్భంగా శాసనసభ పని తీరును విద్యార్థులకు శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో పియుసి చైర్మన్,షాద్ నగర్ శాసనసభ్యులు కే.శంకరయ్య,లేజిస్లేచర్ సెక్రటరీ డా.వి నరసింహా చార్యులు,రాష్ట్ర జవహర్ బాల్ మంచ్ స్టేట్ చైర్మన్ రిషికేశ్ రెడ్డి, రాష్ట్ర జవహర్ బాల్ మంచ్ స్టేట్ కోఆర్డినేటర్ సునీల్ యాదవ్, సాయికృష్ణలు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ధర్పల్లి, విశాల భారతి:**
ధర్పల్లి మండలంలోని 20002001 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుదవారం మండల కేంద్రంలో నిర్వహించారు. మొదటగా చనిపోయినటువంటి వ్యక్తులను గుర్తు చేసుకొని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం అందరూ ఒకే చోట చేరి ఒక్కొక్కరుగా మాట్లాడుతూ.. ప్రస్తుతం వారి కుటుంబం, వారు ఉద్యోగం, పనుల గురించి చర్చించుకుని అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అలాగే తమకు విద్య నేర్పిన గురువులను గుర్తు చేసుకున్నారు. స్నేహితులకు ఎవరికి ఏలాంటి ఆపదలు ఉన్న అందరం కలిసి సహాయం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. చివరిగా భోజనం ఏర్పాటు చేసుకొని అందరూ కలిసి బంతి భోజనం చేసి ఆడి,పాడి ఆనందంగా గడిపారు.




# నారాయణ, శ్రీ చైతన్య విద్యాసంస్థలను రద్దు చేయాలి

- పి.డి.ఎస్.యు

**సూర్యాపేట, విశాల భారతి**
వరుసగా విద్యార్థుల ఆత్మహత్యలకు కారణం అవుతున్న నారాయణ, శ్రీచైతన్య విద్యాసంస్థలను రాష్ట్రవ్యాప్తంగా రద్దు చేయాలని పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫిట్స్ రోడ్డున ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పుల్లూరి సింహాద్రి, ఎం.చందర్రావు మాట్లాడుతూ వరుసగా రాష్ట్రంలో నారాయణ, శ్రీ చైతన్య విద్యా సంస్థలలో విద్యార్థుల ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, కనీస సౌకర్యాలు లేకుండా నడుపుతున్నారని, ర్యాంకుల కోసం, మార్కుల కోసం ధనార్జన ధ్యేయంగా విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ప్రతి సంవత్సరం వందల మంది చనిపోతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి శ్రీ చైతన్య నారాయణ విద్యాసంస్థలను రద్దు చేయాలని, అలాగే రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సంబంధించినటువంటి హాస్టల్స్ లో ఫుడ్ సేఫ్టీ కమిటీలు వేసి నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ లు తక్షణమే విడుదల చేయాలని అన్నారు. చనిపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని, విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు డివిజన్ ప్రధాన కార్యదర్శి, పిడమర్తి భరత్, నాయకులు సంధ్య మానస, స్వప్న, నందిని, వర్షిత, మహేష్, పవన్, వినయ్, సాయి, వేణు తదితరులు పాల్గొన్నారు.




# హశిష్ ఆయిల్ డ్రగ్స్ ముఠాను పట్టుకున్న చందా నగర్ పోలీసులు

- 1.5 కెజీ ఆయిల్ స్వాధీనం
- ఇద్దరి అరెస్ట్ కేసు నమోదు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**
గంజాయి డ్రగ్స్ కంటే అత్యంత ప్రమాదకరమైన హశిష్ ఆయిల్ విక్రయాలు హైదరాబాదులో యదేచ్చగా కొనసాగుతున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి తీసుకువచ్చి గుట్టు చప్పుడు కాకుండా నగరంలో విక్రయిస్తున్నారు కొందరు కేటుగాళ్లు.అటు పోలీసులు ఎప్పటికప్పుడు అలర్ట్ గా ఉండడంతో వీరి ఆగడాలకు ఉడుకట్ట వేస్తున్న ప్రతినిత్యం ఏదో ఒక ప్రాంతంలో వీరు పట్టుబడుతున్నారు. తాజాగా ఒరిస్సా ప్రాంతం నుంచి హైదరాబాద్ కు హశిష్ఆయిల్ తరలిస్తున్న ముఠాను చందానగర్ రైల్వే స్టేషన్ సమీపంలో హశిష్ ఆయిల్ తో పట్టుకున్నారు ఎక్సైజ్ పోలీసులు. ఈ మేరకు విశ్వసనీయ సమాచారంతో ఎస్టీఎఫ్ బృందం గురువారం ఉదయం తనిఖీలు నిర్వహించారు.వారి వద్ద నుండి రూ.ఐదు లక్షల విలువైన హశిష్ ఆయిల్ తో పాటు ఓ కారును స్వాధీనం చేసుకున్నారు.చందానగర్ రైల్వేస్టేషన్ సమీపంలో అనుమానాస్పదంగా వెళుతున్న కారును నిలిపివేసి తనిఖీలు నిర్వహించగా అందులో 1.5 కేజీ హశీష్ ఆయిల్ బయటపడింది. పట్టుబడ్డ ఆయిల్ విలువ రూ. 5 లక్షల వరకు ఉంటుందని అధికారులు తెలిపారు.ఈ కేసులో కర్ణాటకకు చెందిన కొండే మల్లికార్జున్, హైదరాబాద్ కు చెందిన మహమ్మద్ రహమాన్ ఖాన్ లను అరెస్ట్ చేశారు.ఈ కేసుతో సంబంధం ఉన్న హైదరాబాద్ కు చెందిన మరో ఇద్దరు మహమ్మద్,ఒడిస్సాకు చెందిన రమేష్ గంగాధర్ ఇరువురిపై కేసు నమోదు చేశారు.వీరు పరారీ లో ఉన్నట్లు ఎస్టిఎఫ్ సిఐ చంద్రశేఖర్ తెలిపారు. ఇదే ఎస్టీఎఫ్ టీం పురాణాపూల్ ప్రాంతంలో 1.1 కేజీల గంజాయిని కూడా పట్టుకున్నారు.ఈ రెండు కేసుల్లో ఎక్సైజ్ సూపరింటెండెంట్ అంజిరెడ్డి, సీఐ చంద్రశేఖర్, ఎస్సై భరత్ కుమార్ లు నిందితులను పట్టుకున్నారు.హశిష్ఆయిలును పట్టుకున్న ఎస్టిఎఫ్ టీమ్ ను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.బి కమలా సన్ రెడ్డి అభినందించారు.



# పెద్ద తండాలో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

- కన్నే స్వామి గూగులోత్, సురేష్ స్వామి

**కురవి, విశాలభారతి:**
పెద్దతండ గ్రామం లో అయ్యప్ప కన్నే స్వామి గూగులోత్ సురేష్ స్వామి శబరిమలై అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం రమేష్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. అయ్యప్ప దీవెనలు ఉండాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సతీష్ స్వామి అయ్యప్ప స్వామికి వారికి పంచామృతాలు వివిధ పనులు గంధం విభూతి సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు మంత్రోక్తంగా తంత్రిక విధానంలో స్వామి వారి చరిత్ర పడిపూజ పాటల భజన పాటలతో ఉత్సవం



గా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప గురు స్వామి రమేష్, రామ్ మందిరం ప్రధాన అర్చకులు సతీష్ ఆచార్యులు మాట్లాడుతూ కన్నెస్వామి అంటే స్వామికి ఎంతో ఇష్టం అని మాలిగా పూరత్తమకు మాట ఇచ్చిన ప్రకారం ఎప్పుడైతే నా దర్శనంకు మొదటిసారి మాల వేసుకున్న కన్నె స్వామి రాడో ఆ యేడు నిన్ను వివాహం చేసుకుంటా అని మాట విచారని ఇందుకు తర్కంగా, ఆ స్వామి శరంకుత్తిలో కన్నె స్వామి కుచ్చిన బాణములను చూసి వెనుతురికి వెళ్ళిపోతాడని నాటి నుండి నేటి వరకు ప్రతి యేడు లక్షలాదిమంది స్వాములు మాల ధారణ చేసుకొని 41 రోజులు కఠిన దీక్ష నియమాలు పాటిస్తూ స్వాములు అనుగ్రహం కు పాత్రులు అవుతున్నారని అన్నారు. ఈ పడిపూజ కార్యక్రమంలో లక్ష్మణస్వామి, సక్రు స్వామి, నరేష్ స్వామి, ప్రసాద్ స్వామి, బాలాజీ స్వామి, వీరన్న స్వామి, కిరణ్ స్వామి, లింగన్న స్వామి, తదితర స్వాములు మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్

- ఎంపీడీవో రామకృష్ణ, ఎంఈఓ నాగయ్య

**పినపాక, విశాలభారతి:**
గ్రామీణ స్థాయిలో క్రీడా ప్రతిభను గుర్తించి, ప్రోత్సాహం కల్పించేందుకు సీఎం కప్ ను 36 క్రీడాంశాల్లో మూడు దశల్లో పోటీలు నిర్వహిస్తామన్నారని పినపాక ఎంఈఓ నాగయ్య తెలిపారు. గురువారం పినపాక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన వ్యాయామ ఉపాధ్యాయులతో, గ్రామపంచాయతీ సెక్రటరీలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, ఎంఈఓ నాగయ్యలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ప్రజా ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని ఈ నెల 7 నుంచి సీఎం కప్ జరుగుతుందన్నారన్నారు.ఈ నెల 7, 8 తేదీల్లో గ్రామస్థాయిలో, 10 నుంచి 12 వరకు మండల, పురపాలిక, 16 నుంచి 21 వరకు జిల్లా, డిసెంబరు 27 నుంచి జనవరి 2వ తేదీ వరకు రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. ప్రథమ స్థానం సాధించిన వారికి బంగారు పతకంతోపాటు వ్యక్తిగత విభాగంలో రూ.20 వేలు, బృందానికి రూ.లక్ష, ద్వితీయ స్థాన పొందిన వారికి వెండి పతకం, వ్యక్తిగత విభాగంలో రూ.15 వేలు, బృందానికి రూ.75 వేలు, తృతీయ స్థానంలో నిలిచిన వారికి కాంస్య పతకం, వ్యక్తిగత విభాగంలో రూ.10 వేలు, బృందానికి రూ.50 వేలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. సీఎం కప్ క్రీడల్లో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్నవారు www.cmcup2024.telangana.gov.in వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీ ఓ వెంకటేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ దిలీప్ ,పిడి వీరన్న,గ్రామ పంచాయతీ సెక్రటరీలు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించే లక్ష్యంగా సీఎం కప్ పోటీలు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి:**
గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తోందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో సీఎం కప్ 2024 క్రీడా పోటీలపై నియోజకవర్గ పరిధిలోని అన్ని స్థాయిల అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ నుండి రాష్ట్ర స్థాయి వరకు అథ్లెటిక్స్, ఫుట్ బాల్, వాలీ బాల్, కబడ్డీ, కోకో, యోగ తదితర అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. గ్రామీణ, మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జట్టులను ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందని తెలిపారు. క్రీడలపై ఆసక్తి కలిగిన ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అండర్ 14, అండర్ 18, సీనియర్ స్థాయిలో క్రీడా పోటీలు జరుగుతాయని తెలిపారు. డిసెంబర్ 7, 8 తేదీలలో గ్రామపంచాయతీ స్థాయిలో, డిసెంబర్ 10, 11, 12 తేదీలలో మండల మరియు మున్సిపల్ స్థాయిలో క్రీడా పోటీలు జరుగుతాయని తెలిపారు. క్రీడా పోటీలకు అనుగుణంగా పూర్తిస్థాయిలో లోపాలు లేకుండా ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు.



# సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

- ప్రారంభించిన చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి

**చౌటుప్పల్, విశాలభారతి:**
మండలంలోని పంతంగి గ్రామంలో సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహస్ర ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర హోమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చినుకని శివప్రసాద్ జన్మదినం సందర్భంగా గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరమును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ డివిజన్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి, చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి ఉచిత కంటి శిబిరాన్ని హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం సంతోషకరమైన విషయం అని తెలంగాణ రాష్ట్ర హోమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చినుకని శివప్రసాద్ సేవలు వినియోగించుకోవాలని వారు చేస్తున్నటువంటి వైద్య సదుపాయాలు, సామాజిక కార్యక్రమాలు ప్రజలు ఉపయోగించుకోవాలని వారికి ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది వైద్యులు ఉన్నప్పటికీ సేవా దృక్పథంతో కొద్దిమందిలో ఒకరు డాక్టర్ చినుకని శివప్రసాద్ అని తెలిపారు. సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం సామాజిక కార్యక్రమాలు పేదలకు సాయం అందించాలని ఉద్దేశంతోటి సహస్ర ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. కార్యక్రమంలో కంటి నిపుణులు పి నాగరాణి శ్రీనివాస్,డాక్టర్ మహేష్, చింతల శ్రీకాంత్, బాతరాజు ఆగయ్య, చినుకని మల్లేష్, చినుకని యువరాజు,సత్యం, సంజీవ, వామనమూర్తి, సంజీవరెడ్డి, అశోక్, సైదులు, యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మల్లేష్ ఎన్నిక



**పటాన్ చెరు,విశాలభారతి:**
ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పటాన్ చెరు పట్టణానికి చెందిన యువ నాయకుడు కొత్తగొల్ల మల్లేష్ యాదవ్ ఎన్నికయ్యారు. ఆన్ లైన్ ఓటింగ్ ద్వారా జరిగిన ఎన్నికల్లో.. అత్యధిక ఓట్లతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జిల్లా మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ, స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆశీస్సులతో జిల్లా వ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# శేరిలింగంపల్లి కాంగ్రెస్ యువజన అధ్యక్షుడిగా జాకీర్ షరీఫ్ పటేల్



**శేరిలింగంపల్లి,విశాలభారతి:**
రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా జాకీర్ షరీఫ్ పటేల్ ఘనవిజయం సాధించారు.మంగళవారం విడుదలైన ఫలితాల్లో జాకీర్ షరీఫ్ పటేల్ 550 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా జాకీర్ షరీఫ్ మాట్లాడుతూ తాను దశాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేశానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల్లోకి ఎల్లప్పుడు తీసుకువెళ్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు.ఈ మేరకు తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే తన విజయానికి దోహదం చేసిన ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## వి.ఎన్ స్ఫూర్తితో పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

సూర్యాపేట, విశాల భారతి

నల్లగొండ జిల్లా కమ్యూనిస్టు ఉద్య మ నిర్మాత, పీడిత తాడిత పేద ప్రజల హక్కుల కోసం తన జీవితాంతం పోరాటం చేసిన మల్లు వెంకట నరసింహారెడ్డి (వివిఎన్) స్ఫూర్తితో నేడు పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో వివిఎన్ 20 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టు పార్టీని నిర్మించడంలో వి. ఎన్ పాత్ర మరువలేనిది అన్నారు. నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం వివిఎన్ చేసిన పోరాటం మరువలేనిది అన్నారు. ఎలాంటి ఆడంబరాలకు పోకుండా నిడారంబర జీవితాన్ని గడిపిన గొప్ప నాయకుడు వివిఎన్ అన్నారు. సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యునిగా చాలాకాలం పని చేశారని ఆయన ఆశయాన్ని నేటి యువత ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, దండ వెంకట్ రెడ్డి, ఎల్గూరి గోవింద్, మేకన బోయిన శేఖర్ ,ధనియాకుల శ్రీకాంత్, జిల్లపల్లి నరసింహారావు, మద్దెల జ్యోతి, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయి కుమార్ 2 టౌన్ కార్యదర్శి పిండిగ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## బాల్కొండ మండల యువజన అధ్యక్షునికి సన్మానం

బాల్కొండ, విశాల భారతి



బాల్కొండ మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా ఎన్నికైన తౌటు అరవింద్ ని వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి, బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ల ఖ్యాతం కిషన్ గౌడ్, ఇమ్రాన్ ఖాన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ చిట్యాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ గౌడ్, బాల్కొండ యువజన కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ తేజ, బిట్టు తదితరులు పాల్గొన్నారు.

# మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్ కు ఘన సన్మానం

ఆమనగల్లు, విశాల భారతి :

యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా వస్పుల శ్రీకాంత్ బుధవారం విడుదలైన ఎన్నికల్లో గెలుపొందారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీకాంత్ కు అభినందనలు తెలిపారు. శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



తెల్గమల్ల జగన్, నూతన మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వస్పుల శ్రీశైలం, అజీమ్, జిల్లా నాయకులు కృష్ణ నాయక్, అసెంబ్లీ జనరల్ సెక్రటరీ అలీం, సీనియర్ నాయకులు అబ్దుల్ ఖాదర్, కరీం, ఎన్ఎస్యుఐ జిల్లా కార్యదర్శి ఫరీద్, సోషల్ మీడియా కన్వీనర్ నాజర్, కండే సాయి, హరిలాల్, అజీజ్, రఫీ, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు. విడుదలైన ఎన్నికల్లో గెలుపొందారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీకాంత్ కు అభినందనలు తెలిపారు. శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.



## మార్కెట్ డైరెక్టర్ కు ఘన సన్మానం

ఆమనగల్లు, విశాల భారతి :

ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఆమనగల్లు పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత కండె పాండు రంగయ్య ను నియమించిన సందర్భంగా వాసవి మాత కన్యాక పరమేశ్వరి ఆలయంలో కిరాణా అసోసియేషన్ తరపున గురువారం సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సభ్యుడు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నుకోవడం తమకు ఎంతో గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కిరాణం సంఘం యజమానులు వీర బొమ్మ రామ్మోహన్, పున్న శీను, మేడిశెట్టి శ్రీధర్, సురేష్, కిషోర్, రాముడు, క్రాంతి, సతీష్, కర్నాటి కృష్ణయ్య, తిరుమలేష్, జగన్, అమరేష్ తదితరులు పాల్గొన్నారు




## ప్రజా పాలన ఆచరణలో చూపాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి

కురవి, విశాలభారతి:

ప్రజాపాలన ఏర్పడి సంవత్సరమైనా మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో ప్రజలకు చూపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి అన్నారు. సిపిఐ మండల కార్యవర్గ సమావేశం కురవి మండల కేంద్రంలో జరగగా ముఖ్య అతిథిగా పాల్గొన్న బి విజయ సారథి మాట్లాడుతూ రాష్ట్రంలో నియంతృత్వ పాలన సమాధి చేసి ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారములోకి తీసుకొచ్చి సంవత్సరమైన సందర్భంగా సంబరాలకే పరిమితం కాకుండా నిజాయితీగా పాలన సమీక్ష చేసుకోవాలని హితవు పలికారు ప్రభుత్వం మాటల ఆడంబరాలుతో కాలం గడుపుతూ ప్రతిపక్షాన్ని జనరంజకంగా విమర్శించటంతో సరిపెట్టుకోకుండా ప్రధాన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయడానికి ప్రయత్నం చేయాలని, అధికారం కట్టబెట్టారని ఒంటెద్దు పోకడలకు పోకుండా, మిత్రపక్షమైన సిపిఐ చేసే నిర్మాణాత్మకమైన సూచనలను పాటిస్తూ, సంక్షేమ పథకాల అమలులో భాగస్వామ్యం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య తురక రమేష్, బుడమ వెంకన్న, కన్నె వెంకన్న దూది కట్ల సారయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- దేశంలో ఎక్కడలేని రుణమాఫీ మన రాష్ట్రంలో
- చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్, ముత్యాల సునీల్ కుమార్

బాల్కొండ, విశాల భారతి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. గురువారం కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని పద్మశాలి సంఘంలో ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రజాపాలన విజయోత్సవ బాల్కొండ నియోజకవర్గ కోఆర్డినేటర్ శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో సాధించిన విజయాల గురించి మాట్లాడారు దేశంలో ఎక్కడలేని విధంగా ఏడాదిలోనే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కొరకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసిందని తెలిపారు. బాల్కొండ నియోజకవర్గంలో మెజారిటీ రైతులకు రుణమాఫీ అయిందని అన్నారు. మిగిలిన రుణమాఫీని త్వరలోనే మాఫీ చేస్తుందని తెలిపారు. ఈనెల 9 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో రైతు భరోసాపై చర్చించి సంక్రాంతి తర్వాత ప్రతి రైతుకు రైతు భరోసా అందిస్తామన్నారు. వరి పంటకు రూ.500 బోనస్ ఇవ్వడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని, దీనివల్ల రైతులు ఎంతో ఆనందంగా ఉన్నారని అన్నారు. ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కి గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా మహిళలకు వేల కోట్ల రూపాయలు ఆదా అవుతుందని తెలిపారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజలు స్వేచ్ఛగా తమ భావవ్యక్తీకరణను తెలుపుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇంచార్జ్ లు ప్రజల మధ్యలో ఉంటూ ప్రజ సమస్యలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. రానున్న నాలుగు సంవత్సరాల కాలంలో ప్రజా ప్రభుత్వం ప్రజలకు మరింత అందుబాటులో ఉండి,సంక్షేమ పథకాలు ,అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. అనంతరం సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 40 ఏళ్ల తర్వాత మైనారిటీ యువకుడికి యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి

- యూత్ కాంగ్రెస్ నిజామాబాద్ అర్బన్ అధ్యక్షుడిగా మొయిన్ యూనిస్

బాల్కొండ, విశాల భారతి

యూత్ కాంగ్రెస్ నిజామాబాద్ అర్బన్ అధ్యక్షుడిగా యువ నాయకుడు మోయిన్ యూనిస్ ఎన్నికైన నేపథ్యంలో యువత హర్షం వ్యక్తం చేస్తు, అభినందనలు తెలుపుతున్నారు. 40 ఏళ్ల తర్వాత నిజామాబాద్ నగరంలో మైనార్టీ ముస్లిం యువకుడికి యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్ష పదవి దక్కడం గర్వకారణం. ఆయన అసమాన పనితీరు, కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన అద్భుతమైన సేవలను దృష్టిలో ఉంచుకుని డైనమిక్ యువ నాయకుడు మొయిన్ యూనిస్ యూత్ కాంగ్రెస్ నిజామాబాద్ అర్బన్ అధ్యక్షుడిగా భారీ మెజారిటీతో ఎన్నికయ్యారు. మొయిన్ యూనిస్ 2013లో ప్రస్తుత పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరి తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. కేవలం ఒక సంవత్సరం (2014)లో తన అద్భుతమైన పనితీరు కారణంగా కాంగ్రెస్ నగర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2015 నుంచి 2018 వరకు నిజామాబాద్ సిటీ యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా పనిచేశారు. 2018లో జిల్లా సో.గా ఎన్నికయ్యారు.




## కుష్టు వ్యాధి నిర్మూలనకు ఐక్యంగా కృషి చేయాలి

తొర్రూరు, విశాలభారతి:



కుష్టు వ్యాధి నిర్మూలనకు అందరూ ఐక్యంగా కృషి చేయాలని డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ చెప్యాల వనాకర్ రెడ్డి తెలిపారు. కుష్టు వ్యాధి గుర్తింపు కార్యక్రమంలో భాగంగా తొర్రూరు డివిజన్ పరిధిలోని తొర్రూరు పట్టణం, నైనాల గ్రామాల్లో సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా డిపిఎమ్ఓ మాట్లాడుతూ.. కుష్టు వ్యాధి ప్రాణాంతకం కాకపోయినా అంగవైకల్యానికి దారి తీస్తుందని, ముందుగానే గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా అరికట్టడం సులువు అవుతుందన్నారు. కుష్టు వ్యాధి అరికట్టడం చాలా సులువుగా మారినా వ్యాధిగ్రస్తులపై ప్రజల్లో, కుటుంబ సభ్యుల్లో వారిపై చిన్నచూపు కనిపిస్తుందన్నారు.లెప్రసీ వ్యాధిని ఎండిటి ద్వారా నివారించవచ్చన్నారం వ్యాధిగ్రస్తులకు శరీరం పాలిపోయి రాగి రంగు మచ్చలు, స్పర్శ లేకపోవడం, పాదాలు, చేతివేళ్లు తిమ్మి ర్లు వంటి లక్షణాలుంటాయన్నారు. బహుళ ఔషధ చికిత్స ద్వారా వ్యాధిని అరికట్టువచ్చన్నారు.ఈనెల 15 వరకు తొర్రూరు డివిజన్ పరిధిలో కుష్టు వ్యాధి గుర్తింపు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శారద, ఆశాలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## ఇల్లు దగ్ధమైన కుటుంబాలకు ఆర్థిక సహాయం

- అందజేసిన ముత్యాల సునీల్ కుమార్

బాల్కొండ, విశాల భారతి

మెండోరా మండల కేంద్రంలో షాట్ సర్క్యుట్ కారణంగా దగ్ధమైన ఇంటిని బుధవారం పరిశీలించిన బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునిల్ కుమార్ వారి కుటుంబానికి తక్షణ సహాయం అందించి బాసటగా నిలిచారు. నిత్యావసర ఖర్చుల కోసం మొత్తం 5 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10 వేలు చొప్పున మొత్తం రూ.50వేలు తక్షణ ఆర్థిక సహాయం పంపించారు. ఈ ఆర్థిక సహాయాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తక్కల సాయన్న,గుండెటి శ్రీనివాస్, గొల్ల దేవా మల్లు, గొల్ల మహేందర్, సూదుల ముత్తేష్ కుటుంబాలకు అందజేశారు.

# ప్రభుత్వ పాలన వైఫల్యాలపై బిజెపి ఛార్జ్ షీట్

తొర్రూరు, విశాలభారతి:

పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి సకుటుంబ సపరివార కులతత్వ పాలనలో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ,ఈ ఏడాది కాలంలో వారు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదని బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ ఆరోపించారు.పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో పై బిజెపి విడుదల చేసిన ఛార్జ్ షీట్ కార్యక్రమంలో ముఖ్యఅతిథి గా పాల్గొన్నారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అసెంబ్లీ లో మాట్లాడిన ప్రతి అంశం వారి వ్యక్తిగత లాభపేక్ష తప్పితే అభివృద్ధి పట్ల నిబద్ధత శూన్యం అన్నారు. ఇచ్చిన హామీలు చెన్నూర్ రిజర్వాయర్ నిర్మాణం, నూతన రేషన్ కార్డుల పెన్షన్ ల మంజూరి ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం తాగునీరు సదుపాయం కల్పన వంటి భూటకపు హామీలతో పాటు ప్రభుత్వ ఆసుపత్రి అయిన పాలకుర్తి తొర్రూరు కేంద్రాలలో 100 పడకల పెంపుదల వంటి అంశాల్లో మోసం, నియోజకవర్గంలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు సబ్ ట్రెజరర్ కార్యాలయము అలాగే నిరుద్యోగులకు స్కిల్ డెవలప్మెంట్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు, గ్రామీణాభివృద్ధికి ప్రతి గ్రామపంచాయితీ ఏటా 25 లక్షల కేటాయింపు, మినీ టెక్స్ టైల్స్ పార్క్ ఏర్పాటు వంటి అంశాలతో అధికారం లోకి వచ్చి నేటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టక పోవడం శోచనీయమన్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు నియంతృత్వ పాలనపై విసుగు చెందిన పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి అవకాశం కల్పించారు అని,కేవలం ఏడాదికే ప్రజల విశ్వాసం కోల్పోవడం వారి నమ్మకాన్ని విశ్వాసాన్ని వమ్ము చేయడం దురదృష్టకరమని ఆయన అన్నారు.పాలకుర్తి ప్రజల పక్షాన నిలబడి బీజేపీ పోరు కొనసాగిస్తుందని, హామీల అమలు పై ప్రజలను భాగస్వాములను చేసి ఉద్యమాన్ని నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా, మండల నాయకులు గట్టు రాంబాబు, పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య, గడల శేఖర్, కాగు నవీన్,నూకల నవీన్,కొండ యాకన్న, నర్కుటి ఛలపతి రాజ్, పప్పు శెట్టి సంతోష్, కుమ్మరికుంట్ల శివ, నడిగడ్డ సందీప్, శివ గణేష్, తాటి జగదీష్, బండి శ్రీనివాస్ పాల్గొన్నారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక



# మెగాస్టార్ చిరంజీవి, శ్రీకాంత్ ఓదెల సినిమా అనౌన్స్ మెంట్



గొప్ప విజన్ తో స్క్రిప్ట్‌లను ఎంచుకునే అసాధారణ సామర్థ్యం గల మెగాస్టార్ చిరంజీవి, తన ప్రముఖ కెరీర్‌లో ప్రతిభావంతులు, డెబ్యుటెంట్ ఫిల్మ్ మేకర్స్ తో పనిచేశారు. ప్రామెసింగ్ ఫిల్మ్ మేకర్స్ ని గుర్తించి, వారి ఎదుగుదలకు దోహదపడం మెగాస్టార్ స్పెషాలిటీలో ఒకటి. చిరంజీవి తన నెక్స్ట్ ప్రాజెక్ట్ మెగాస్టార్‌కి వీరాభిమాని అయిన అత్యంత ప్రతిభావంతుడైన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో చేస్తున్నారు. ఇది ఒక కొత్త అధ్యాయాన్ని సూచిస్తుంది. తొలి చిత్రం దసరాతో భారీ బ్లాక్‌బస్టర్‌గా ఇచ్చిన దర్శకుడు, భారీ కమర్షియల్ విజయాన్ని సాధించడమే కాకుండా, అనేక ప్రతిష్టాత్మకమైన అవార్డులను గెలుచుకుని ప్రశంసలు పొందారు. ఈ రోజు అధికారికంగా ఈ ప్రాజెక్ట్ ని అనౌన్స్ చేశారు. శ్రీకాంత్ ఒదెల, మెగాస్టార్ తో తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను చేపట్టడంతో ఈ కొలాబరేషన్ మరో స్థాయికి చేరింది. నేచురల్ స్టార్ నాని అనానిమస్ ప్రొడక్షన్స్ సమర్పణలో ఎస్ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఈరోజు విడుదలైన అఫీషియల్ పోస్టర్ చిరంజీవి పాత్ర ఇంటెన్స్ తెలియజేస్తూ సినిమా పవర్ ఫుల్ నేచర్ ని ప్రజెంట్ చేస్తోంది. పోస్టర్‌లోని అద్భుతమైన ఎరుపు రంగు థీమ్ కథకు ప్రధానమైన వైలెన్స్ ని సూచిస్తుంది. "He finds his peace in violence," " అనే కోట్ చిరంజీవి పోషించబోయే ఫెరోషియస్ స్ట్రాంగ్ క్యారెక్టర్ ని తెలియజేస్తోంది. ఈ కోలబారేషన్ హై ఆక్టేన్, థ్రిల్లింగ్ సినిమాటిక్ అనుభూతిని కలిగిస్తుంది. ఇది చిరంజీవికి మోస్ట్ వైలెంట్ మూవీ కానుంది. దర్శకుడు శ్రీకాంత్ ఒదెల, నేచురల్ స్టార్ నానితో తెరకెక్కిస్తున్న 'ది ప్యారడైజ్' చిత్రం పూర్తయిన తర్వాత ఈ చిత్రం సెట్స్‌పైకి వెళ్లనుంది.



# తనయుడు మోక్షజ్ఞతో ఆదిత్య 999 మ్యాక్స్‌ని అనౌన్స్ చేసిన నందమూరి బాలకృష్ణ

లెజెండరీ యాక్టర్ నందమూరి బాలకృష్ణ పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్, కమాండింగ్ స్క్రీన్ ప్రెజెన్స్‌కు చిరునామా. సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వం వహించిన 1991 సైన్స్ ఫిక్షన్ 'ఆదిత్య 369' NBK ఐకానిక్ చిత్రాలలో ఒకటి. శ్రీ కృష్ణ దేవరాయలుగా బాలకృష్ణ పాత్ర ప్రేక్షకులపై చెరగని ముద్ర వేసింది. ఈ చిత్రం ఎవర్ గ్రీన్ క్లాసిక్. ఒక ఎక్సయిటింగ్ డెవలప్మెంట్ లో డిసెంబర్ 6, 2024న ప్రసారం కానున్న అన్‌స్టాపబుల్ విత్ NBK (సీజన్ 4) ఆరవ ఎపిసోడ్ సందర్భంగా బాలకృష్ణ ఆదిత్య 369కి సీక్వెల్‌ను అనౌన్స్ చేశారు. ఆదిత్య 999 మ్యాక్స్ పేరుతో ఈ సీక్వెల్ అఫీషియల్ గా వర్క్ లో వుంది, ఈ మోస్ట్ అవైటెడ్ టైమ్-ట్రావెల్ సాగాలో నెక్స్ట్ చాప్టర్ కోసం అభిమానుల్లో ఎక్సయిట్మెంట్ ని క్రియేట్ చేసింది. ఆదిత్య 999 మ్యాక్స్‌లో బాలకృష్ణ తనయుడు నందమూరి మోక్షజ్ఞ లీడ్ రోల్ లో నటించనున్నారు. బాలకృష్ణ స్క్రిప్ట్‌లో నిమగ్నమై ఉన్నారు. సీక్వెల్ మోడరన్ సినిమాటిక్ ఎలిమెంట్స్ ని యాడ్ చేస్తూ లెగసీని ముందుకు తీసుకెళుతోంది. అన్‌స్టాపబుల్ విత్ NBK అప్ కమింగ్ ఎపిసోడ్‌లో బాలకృష్ణ తన ఆదిత్య 369 అవతార్‌లో కనిపిస్తారు, సీక్వెల్ గురించి మరిన్ని వివరాలను వెల్లడించడంతో పాటు ఆదిత్య 999 మ్యాక్స్ మేకింగ్ సంబంధించిన ప్రత్యేక గ్లింప్స్ అందిస్తుంది. డిసెంబర్ 6, 2024న ఎపిసోడ్ ఆహాలో ప్రసారం అవుతోంది, బాలకృష్ణ, అతిధులు నవీన్ పోలిశెట్టి, శ్రీలీలతో కాండిడ్ మూమెంట్స్ ని ప్రామిస్ చేస్తుంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఆదిత్య 999 మ్యాక్స్' లోని అన్ని ఇన్ సైడ్ డీటెయిల్స్ కోసం ఈ ఎక్సయిటింగ్ ఎపిసోడ్‌ని మిస్ అవ్వకండి.

# అన్నపూర్ణ స్టూడియోస్‌లో అత్యంత ఘనంగా నాగ చైతన్య, శోభిత ధూళిపాళ వివాహం



హైదరాబాదులోని ఐకానిక అన్నపూర్ణ స్టూడియోస్‌లో అత్యద్భుతమైన ... నడుమ ఘనమైన సాంప్రదాయ తెలుగు పెళ్లిలో నాగ చైతన్య, శోభితా ధూళిపాళల వివాహం గురించి అక్కినేని కుటుంబం ఆనందంగా ప్రకటించింది. అక్కినేని నాగేశ్వరరావు (ANR) గారి విగ్రహాన్ని ఆవిష్కరించినప్పటి నుంచి, దిగ్గజ నటుడు-నిర్మాత శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని జరుగుతున్న మొదటి ప్రధాన వేడుక అయినందున ఈ ప్రత్యేక సందర్భానికి గొప్ప సెంటిమెంట్ వాల్యూ వుంది. రాత్రి 8:13 గంటలకు శుభ ముహూర్తన జరిగిన ఈ పెళ్లి తెలుగు సంప్రదాయాలకు అద్దంపట్టేలా, పెద్దల ఆధ్వర్యంలో ఆచార వ్యవహారాలతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహత్తర క్షణాన్ని చూసేందుకు తరలివచ్చిన కుటుంబ సభ్యులు, స్నేహితుల హృదయపూర్వక ఆశీర్వాదాలతో పండుగ వాతావరణం సుసంపన్నమైంది. ఈ కార్యక్రమానికి కుటుంబ సభ్యులు, సన్నిహితులతో పాటు పలువురు ప్రముఖులు కూడా హాజరయ్యారు. ఈ సంతోషకరమైన సందర్భం గురించి నాగార్జున అక్కినేని మాట్లాడుతూ, "ఈ పెళ్లి మా కుటుంబానికి చాలా గొప్ప క్షణం. చై, శోభిత అన్నపూర్ణ స్టూడియోస్‌లో వారి ప్రయాణాన్ని ప్రారంభించడం, కుటుంబం, స్నేహితుల ప్రేమతో నా హృదయాన్ని ఎనలేని ఆనందం, కృతజ్ఞతతో నింపుతోంది. ఇది ప్రేమ, సంప్రదాయం, ఐక్యత యొక్క వేడుక, ఇది మా నాన్న కోసం నిలబడిన విలువలను ప్రతిబింబిస్తుంది-కుటుంబం, గౌరవం, ఐక్యత మనందరికీ చాలా సంతోషకరమైన క్షణం, దానికి సాక్ష్యమివ్వడం నిజంగా ఆశీర్వాదంగా భావిస్తున్నాము."

# 27న "డ్రింకర్ సాయి"



ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "డ్రింకర్ సాయి". బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈరోజు "డ్రింకర్ సాయి" సినిమా రిలీజ్ డేట్ ను మూవీ మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ నెల 27న ఈ చిత్రాన్ని గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. "డ్రింకర్ సాయి" టీజర్ తో పాటు రీసెంట్ గా రిలీజ్ చేసిన 'బాగి బాగి..' లిరికల్ సాంగ్ కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. "డ్రింకర్ సాయి" సినిమా యూత్ ఫుల్ లవ్ ఎంటర్ టైనర్ గా ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేస్తోంది. నటీనటులు - ధర్మ, ఐశ్వర్య శర్మ, పోసాని కృష్ణమురళి, శ్రీకాంత్ అయ్యంగార్, సమీర్, ఎస్ఎస్ కాంచి, భద్రం, కిర్రాక్ సీత, రీతు చౌదరి, ఫన్ బకెట్ రాజేశ్, రాజ ప్రజ్వల్, తదితరులు

# 'యుఫోరియా' సెకండ్ షెడ్యూల్ ప్రారంభం



వైవిధ్యమైన, హిట్ సినిమాలకు పెట్టింది పేరైన బ్లాక్ బస్టర్ ఫిల్మ్ మేకర్ గుణశేఖర్ ప్రస్తుతం యూత్‌ఫుల్ సోషల్ డ్రామా 'యుఫోరియా'తో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న దురాగతాలపై తెరకెక్కుతోన్న సినిమా అని అనౌన్స్ చేసినప్పటి నుంచి అందరిలోనూ సినిమా ఆసక్తి మరింత పెరిగింది. ఇటీవల విడుదలైన మూవీ గ్లింప్స్‌తో సినిమాపై ఉన్న అంచనాలు నెక్స్ట్ రేంజ్‌కు చేరుకున్నాయి. ప్రస్తుతం సినిమా నిర్మాణ దశలో ఉంది. రీసెంట్‌గా ఫస్ట్ షెడ్యూల్ చిత్రీకణ పూర్తయ్యింది. అదే యుఫోరిక్ ఎనర్జీతో మేకర్స్ ఇప్పుడు సెకండ్ షెడ్యూల్ షూటింగ్‌ను స్టార్ట్ చేశారు. ఈ క్రమంలో సినిమాకు సంబంధించిన స్పెషల్ అప్‌డేట్ ఇస్తూ సెట్స్ నుంచి ఓ స్పెషల్ వీడియో విడుదల చేశారు. ఈ వీడియోలో ఎవర్‌గ్రీన్ బ్యూటీఫుల్ యాక్ట్రెస్ సెట్స్‌లో మనకు కనిపించారు. ఆమె మేకప్ వేసుకోవటం, షూటింగ్‌లో పాల్గొనటం వంటి సన్నివేశాలను మనం ఆ వీడియోలో చూడొచ్చు. ఆమె రాకతో ఆ సెట్స్‌కు మరింత ఉత్సాహం వచ్చింది. ఈ గ్లింప్స్ వీడియోలో వెర్సటైల్ డైరెక్టర్ గుణశేఖర్‌గారిని మనం గమనించవచ్చు. 20 ఏళ్ల క్రితం గుణ శేఖర్, భూమిక సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ ఒక్కడు మూవీలో కలిసి పని చేసిన సంగతి తెలిసిందే. యుఫోరియా కోసం మరోసారి ఈ బ్లాక్ బస్టర కాంబో చేతులు కలిపింది. భూమికను దృష్టిలో ఉంచుకుని గుణశేఖర్ ఓ పవర్‌ఫుల్ రోల్‌ను క్రియేట్ చేశారు. ఇప్పుడు విడుదల చేసిన గ్లింప్స్ చూస్తుంటే పవర్‌ఫుల్ రోల్‌లో భూమిక ఎ లా మెప్పించనున్నారోనని ఆసక్తి మరింత పెరిగింది.



# ఉడ్ హౌస్‌లో నయనతార స్టన్నింగ్ లుక్

అందాల నయనతార బికినీ ధరించినా లేదా స్విమ్ సూట్ లో అందాలు ఆరబోసినా అది అభిమానులకు స్పెషల్ ట్రీట్ గా ఉంటుందనడంలో సందేహం లేదు. ఇంతకుముందు తళా అజిత్ తో కలిసి నటించిన ఆరంభం చిత్రంలో స్టన్నింగ్ బికినీలో మైమరిపించిన నయన్, అంతకుముందు బిల్లా చిత్రంలోను స్విమ్మింగ్ పూల్ సీన్ లో దుమారం రేపింది. ఇప్పుడు అందుకు భిన్నమైన శారీ లుక్ లోను అదరగొట్టింది. నయన్ గత కొంతకాలంగా స్టార్ హీరో ధనుష్ తో ఘర్షణ పడుతున్న నేపథ్యంలో ఈ లుక్ అభిమానులకు చాలా రీఫ్రెషింగ్ ట్రీట్ అని చెప్పాలి. ఓవైపు నయనతార- విఘ్నేష్ లపై ధనుష్ అభిమానుల సోషల్ మీడియా వార్ నడుస్తోంది. ఈ అందమైన జంట డాక్యు సిరీస్ లో తన సినిమా క్లిప్ ఉపయోగించుకున్నందుకు ధనుష్ న్యాయస్థానాలను ఆశ్రయించడంతో వారి మధ్య గొడవ పెద్దదైంది. అదంతా అటుంచితే.. నయనతార మారుతున్న వాతావరణాన్ని లైట్ చేసేందుకు ప్రయత్నిస్తోంది. తాజాగా ఉడ్‌హౌస్‌లో స్పెషల్ ఫోటోషూట్‌తో హృదయాలను కొల్లగొట్టింది. ముఖ్యంగా డార్క్ గ్రీన్ కలర్ చీరలో నయన్ ఎంతో అద్భుతంగా కనిపిస్తోంది. సాంప్రదాయం ఉట్టిపడుతూనే నయన్ తనలోని బోల్డ్ యాంగిల్ ని కూడా ఈ లుక్ లో ఎలివేట్ చేసింది. తన అందమైన కర్లీ శిరోజాలను గాలికి ఆరబోస్తూ.. డిజైనర్ శారీలో ఎంతో అందంగా కనిపించింది. . చెట్లు ఆకులతో ఉడ్ హౌస్ ఎంత అందంగా ఉందో, నయన్ ప్రవేశంతో అంతే డిగ్నిఫైడ్ గా ఆ వెదర్ కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. డాక్యు సిరీస్ లో ప్రేమకథ: నయన్ - విఘ్నేష్ గతంలోకి వెళితే.. 9 జూన్ 2022న మహాబలిపురంలో విఘ్నేష్- నయన్ వివాహం చేసుకున్నారు. ఈ పెళ్లికి షారూఖ్ ఖాన్, రజనీకాంత్, AR రెహమాన్ వంటి దిగ్గజాలు హాజరయ్యారు. డాక్యు సిరీస్ ప్రచార వీడియోలో.. నయనతార మొదటిసారిగా విఘ్నేష్‌ను వేరే కోణంలో ఎలా చూసింది? అనేదానిపై హృదయాలను తాకే జ్ఞాపకాన్ని షేర్ చేసింది. పాండిచ్చేరిలో షూటింగ్ సమయంలో విజయ్ సేతుపతిని డైరెక్ట్ చేస్తున్న విఘ్నేష్ లోని ఆకర్షణ తనను మంత్రంలా తాకినట్లు గుర్తుచేసుకుంది. సడెన్‌గా విఘ్నేష్ ఒక భిన్నమైన వ్యక్తి అని గమనించినట్లు అంగీకరించింది. అతడిని అందమైన వ్యక్తి అని అభివర్ణించింది. ఫిలింమేకింగ్ లో అతడి విధానాన్ని నయనతార మెచ్చుకుంది. అదే క్లిప్‌లో విఘ్నేష్ తన దృక్పథాన్ని బయటపెట్టాడు. అతడు మొదట్లో `నయన్ మేడమ్` ప్రతిభ, వృత్తిగత నైపుణ్యాన్ని ప్రశంసించాడు. కాలక్రమేణా తమ మధ్య సంభాషణలు లోతుగా మారాయి. తమ మధ్య ప్రత్యేక సంబంధాన్ని విఘ్నేష్ -నయన్ నెమ్మదిగా గ్రహించారు. మొత్తానికి డాక్యుమెంటరీలో వారి ప్రేమకథ నిజంగా ఆశ్చర్యపరిచింది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.